సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శనివారం • 3 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 187 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad


పొలం తవ్వి.. కాసులు పండిస్తున్నారు



- గ్రామీణ జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియాలు
- బుచ్చియ్యపేట మండలంలో జోరుగా ఇసుక అక్రమ రవాణా
- సారం కోల్పోతున్న వేల ఎకరాల సాగుభూమి
- మామూళ్ళ మత్తులో అధికారులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
తిరిమి పిండి తైలంబు తీయవచ్చు..ఇది ఒకప్పటి మాట. కానీ ఇప్పుడు...తిరిమి తవ్వి కాసులు పండించవచ్చు నిజం. ఇసుక అక్రమ వ్యాపారాల ద్వారా లక్షలు ఆర్జిస్తున్న అక్రమార్కులు జిల్లా వ్యాప్తంగా ఉన్నారు. అడ్డుఆపు లేకుండా రెచ్చిపోతున్నారు. అయినా సరే వారిని కట్టడి చేసే వారు లేకుండా పోయారు. విశాఖరూరల్ ప్రాంతంలో ఇసుక మాఫియా ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. ఒకప్పుడు రాత్రివేళల్లో లారీలలో ఇసుక తరలించేవారు. ఇప్పుడు పగలుకూడా ఇసుకను విపరీతంగా తరలించేస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలోని బుచ్చియ్యపేట మండలం వడ్డాదిపెద్దేరు, రాజాం వెదుర్ల గెడ్డగ్రోయిన్, విజయరామ రాజుపేట తాచేరు లనుంచి విపరీతంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా రెవెన్యూ,పోలీసు,మైన్సు సంబంధిత శాఖా అధికారులంతా మామ్ముళ్ళ మత్తులో చోద్యం చూస్తున్నారు తప్ప ఎలాంటిచర్యలు తీసుకోవడంలేదు. కోట్ల రూపాయిలు విలువచేసే ఇసుక రోజురోజుకు తరలి పోతుండడంతో రాజాం గ్రామపరిదిలోవున్న సింహాద్రి చెరువుకు 10లక్షల గ్రాంటుతో పనులుచేయించినప్పటికీ గట్టుకొట్టు కుపోయింది.ఇదేచెరువుకు గతంలో 20లక్షల రూపాయిలు హుద్‌హుద్ సమయంలో నిధులు కేటాయించారు. వెదుర్లగెడ్డగ్రోయిన్‌ద్వారా ఇసుక అక్రమరవాణా నిలుపగలిగితే ఈప్రాంతంలో వేలఎకరాల సాగుభూమికి నీరందుతోంది.కనీస అనుమతులులేని గ్రోయిన్లుద్వారా స్థానిక అధికార పార్టీనాయకుల కనుసన్నలలో ఇసుకదందా నడుస్తోంది. అనకాపల్లి ప్రాంతానికి చెందినకొందరు ఇసుక మాఫియా స్థానిక చిట్టియ్యపాలెం, చినమదిన తదితర గ్రామాలకు చెందినటీడీపీ నాయకుల అండదండలతో అక్రమరవాణాలో చెలరేగిపోతున్నారు. ఇక వడ్డాది, విజయరామరాజుపేటల్లో దందా మిగతా 2లో ►

బ్రాహ్మణితో సెల్ఫీ



ఏయూ ప్లాటినమ్ జూబ్లీలో జరిగిన "ఉమెన్ ఎంటర్‌పేనరీషిప్ అండ్ బోర్డ్ రూమ్ డైవర్‌సిటీ" సదస్సులో పాల్గొని అనంతరం మహిళలు, విద్యార్థులతో సెల్ఫీ దిగుతున్న హెరిటేజ్ ఈ.డి. నారా బ్రాహ్మణి
- న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ఉలిక్కి పడ్డ ఉక్కు నగరం

- సెక్టార్-5లో పట్టపగలే యువకుని హత్య
- పోలీసుల అదుపులో నిందుతుడు



హతుడు పారాసింగ్

గాజువాక, న్యూస్‌లీడర్ :
ఉక్కు సెక్టార్-5 త్రిష్ణా మైదానంలో కలకత్తాకు చెందిన యువకుడు ఘోర హత్యకు గురయ్యాడు. త్రిష్టా మైదానంలో హేండీ క్రాఫ్ట్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్న గుడారాల విషయంలో ఇద్దరి యువకుల మధ్య గురువారం రాత్రి వివాదం నెలకొంది. కలకత్తాకు చెందిన పారాసింగ్ (35), జాకీర్ సింగ్‌ల మధ్య నెలకొన్న వివాదం కాస్త శుక్రవారం ఉదయం పెద్దదిగా మారింది. ఇరువురి మధ్య మిగతా 2లో ►

నవ్వాలా... ఏడవాలా ?

- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల అంతర్మధనం
- పోస్టుల కేటాయింపులో తీవ్ర వ్యత్యాసం



విజయనగరం, న్యూస్‌లీడర్:
జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీని ఏజెన్సీలకు కేటాయించే విషయంలో నెలకొన్న వ్యత్యాసాలు అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలను అంతర్మధనంలో పడేశాయి. ఎన్నో కొన్ని పోస్టులు దక్కాయని ఆనందించాలో లేక, మిగిలిన ఏజెన్సీలతో పోల్చుకుని బాధపడాలో తెలియని పరిస్థితి. అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలు అంతలా వ్యధ చెందడానికి కారణం లేకపోలేదు. ప్రతీ ఏడాది ఎప్పటికప్పుడు ఆయా మిగతా 2లో ►

గ్రోయిన్ కూలిపోయినా స్పందించరా

- చెర్లోపల్లి గ్రోయిన్‌ను సందర్శించిన మాజీ మంత్రి దాడి
- ఆనకట్టల వద్ద ఇసుక తవ్వకాలపై ఫైర్




చెర్లోపలి గ్రోయిన్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్ :
సాగు భూములకు నీరందించాల్సిన గ్రోయిన్లకు ముప్పు తెచ్చిపెట్టేలా వాటి దగ్గర ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, అయినా అధికారులు స్పందించడం లేదని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మిగతా 2లో ►

మింగలేక.. కక్కలేక..!

- సంకటంలో అధికార, ప్రతిపక్షాలు
- ఇరుపక్షాల ఎంపీల మండిపాటు
- ఆలోచనల్లో పడిన అధినేతలు
- కేంద్రాన్ని ప్రశ్నించలేని పార్టీలు
- ప్రజల స్పందనతోనే కీలక నిర్ణయాలు...?



అమరావతి : 2018 కేంద్ర బడ్జెట్‌లో విభజన హామీల ప్రస్తావన లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ అధికార, ప్రతిపక్షాలు సంకటస్థితిలో పడ్డాయి. కేంద్రంలో ఎన్‌డీఏతో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ ప్రభుత్వం మిగతా 2లో ►



జగమేమాయ!



సామాన్యుడికి మొండిచేయి చూపించినా...
వీళ్ళకు మాత్రం న్యాయం చేసారు సార్.. !

ముగ్గురు నాయుడులు ఏపీని ముంచేసారు
బొలిశెట్టి సత్యనారాయణ
3లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధములేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శనివారం 3-2-2018

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే **Size : 1x3**

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

నవ్వాలా... ఏడవాలా ?

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్ కింద ఉద్యోగాల నియామకం జరుగుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ఎంపిక కమిటీ ఉంది. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ ఏడాది కూడా అవుట్‌సోర్సింగ్ నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ వెలువడింది. మొత్తం 30 ఏజెన్సీలు తమ టెండర్లను దాఖలు చేసాయి. నిబంధనల మేరకు సదరు ఏజెన్సీలు రూ.3లక్షలను సొమ్ము డిపాజిట్ చేయాలి. అలాగే తాము అవకాశం కల్పించే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పిఎఫ్, ఈఎస్‌ఐ తదితర సౌకర్యాలను కూడా కల్పించాలి. అదేవిధంగా నిబంధనల ప్రకారం రోస్టర్ రిజర్వేషన్ పద్ధతిలో సిబ్బందిని కేటాయించాలి. అంతాబాగానే ఉంది. మొత్తం 30 ఏజెన్సీలు కూడా నిబంధనల ప్రకారం తమ వంతు బాధ్యతలను పూర్తి చేశారు. ఆరోజు రానే వచ్చింది. కమిటీ ఏజెన్సీలన్నింటికీ ఎవరెవరికి ఎన్ని పోస్టులనే వివరాలను వెల్లడించింది. అదిచూసి అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలు నివ్వెరపోయాయి. కొన్ని ఏజెన్సీల నిర్వాహకులు అయితే కమిటీ నిర్వాకానికి పూర్తిగా నీరసించిపోయారు. కమిటీ చాలా ఉదారంగా నియామకాలను చేపట్టింది. మొత్తం 30ఏజెన్సీలకు న్యాయం చేయాలని అనుకున్నారేమో అందరికీ అవకాశం కల్పించారు. ఇక్కడ అసలు సమస్య ఏర్పడింది. కొన్ని ఏజెన్సీలకు లెక్కకు మిక్కిలి పోస్టులు కేటాయిస్తే, ఇంకొన్ని ఏజెన్సీలకు కేవలం చేయి విదిల్చారు. కంటితుడుపు చర్యగా చాలా ఏజెన్సీలకు 10, 12, 16, 20 చొప్పున కేటాయించారు. కొన్ని ఏజెన్సీలకు అయితే 4, 2 ఇలా కేటాయింపులు జరిగాయి. అందరితోపాటు తమకీ కేటాయించారని సంతోషించాలో, అరకొర కేటాయింపులతో సరిపెట్టారని బాధపడాలో అర్థంకాని పరిస్థితి వారిది. వారికి ఇప్పటికీ అర్థం కాని ప్రశ్న ఒక్కటే. అందరిలానే రూ.3లక్షలు డిపాజిట్ చేశారు. అందరిలానే ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నడుచుకున్నారు. కొందరికేమో అత్యధిక సంఖ్యలో పోస్టులు కేటాయించారు. తమకేమో అరకొరగా కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఇదేమిటి చెప్మా అంటూ ముక్కున వేలేసుకుంటూనే తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక సంఖ్యలో పోస్టులు కేటాయించిన ఏజెన్సీలు చేసినది, తాము చేయలేనిది ఏమిటనేది తమలో తామే కుమిలిపోతున్నారు. దీనిపై కమిటీ ఛైర్మన్ చొరవచూపాలని, కరుణించి కేటాయింపులు పెంచితే తమ పరిస్థితి ఒడ్డున పడినట్లేనని వారు భావిస్తున్నారు. పైగా పొరుగు జిల్లాల్లో లేని నూతన ఒరవడి విజయనగరం జిల్లా కమిటీ అమలు చేస్తోంది. అదేమిటంటే పొరుగు జిల్లాల్లో కమిటీ ప్రతినిధులు ఇతర జిల్లాల ఏజెన్సీలకు అవకాశం కల్పించడం లేదు. కానీ, విజయనగరం జిల్లాలో మాత్రం పరిస్థితి అలా కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏజెన్సీలు ఎన్నైనా సరే టెండర్లు దాఖలు చేస్తే, ఎన్నో కొన్ని పోస్టులు కేటాయిస్తున్నారు. రూ. 3లక్షలు డిపాజిట్ చేసి, నిబంధనలు పాటిస్తుంటే ఓ నాలుగు పోస్టులు కేటాయిస్తే ఆ ఏజెన్సీ మనుగడ ప్రశ్నార్థకమే. అలాని వారు గోడును ఎవరి ముందు చెప్పుకోవాలో తెలియక, ఇచ్చిన నాలుగుపోస్టులు వదులుకోలేక అంతర్గతంగా మథనపడుతున్నారు. వీరి వ్యథ కమిటీ పెద్దలకు చేరుతుందా? ఈ బడుగు ఏజెన్సీల గోడు వారికి వినబడుతుందా!? వేచిచూడాల్సిందే.

గ్రోయిన్ కూలిపోయినా స్పందించరా

(మొదటిపేజీ తరువాయి)

అఖిలపక్ష నాయకులతో కలిసి చెర్లోపల్లి గ్రోయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శిథిలావస్థలో ఉన్న గ్రోయిన్‌ను చూసి ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా గ్రోయిన్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. పక్కా మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇసుక బస్తాల ఇంజనీరింగ్‌తో తూతూ మంత్రంగా పనులు చేపట్టడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సాగుకు నీరందించే విషయంలో యంత్రాంగం విఫలమైందన్నారు. ప్రకృతి కరుణించి వర్షాలు కురిస్తే దాని ద్వారానే రైతులు పంటలు పండించుకుంటున్నారన్నారు. పంట కాలువల నిర్వహణ సరిగా లేకపోవడంతో అవి పూడుకుపోతున్నాయన్నారు. వీటికి తోడు ఇప్పటికే నీరసంగా ఉన్న గ్రోయిన్ల పక్కన ఇసుక అక్రమ తవ్వకాల వలన అవి కూలిపోయే ప్రమాదం లేకపోలేదన్నారు. అయినా సరే రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడం దేనికి సంకేతమో తెలియడం లేదన్నారు.ఒక రకంగా చెప్పుకుంటే నీటిపారుదల శాఖ వ్యవహారం గ్రోయిన్లను నిర్వీర్యం చేసేదిగా కనిపిస్తోందన్నారు. తక్షణం చెర్లోపలి గ్రోయిన్ మరమ్మతులు, రివిట్‌మెంట్, కటాఫ్‌వాల్, గ్రౌంటింగు చేయాలని అందుకు అవసరమయ్యే నిధులు కలెక్టర్ మంజూరు చేయాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కోరారు. సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ భూములకు నీరందించడంలో అధికారులు తాత్కాలిక మరమ్మతుల పేరిట నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వ్యవసాయదార్ల సంఘం కార్యదర్శి విల్లూరి రాము మాట్లాడుతూ మాజీ మంత్రి దాడి వీరభద్రరావు హయాంలో గ్రోయిన్ల పక్కా నిర్మాణాలు జరిగాయని ఆ గ్రోయిన్లు ఈనాటి అధికారులు ఇసుకమాఫియాలకు లొంగి గ్రోయిన్లు శిథిలావస్థకు తీసుకువస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వైఎన్ భద్రం, కోరుబిల్లి శంకరరావు, ఏఈ రామకృష్ణ, గంగుపాం నాగేశ్వరరావు, భీశెట్టి కృష్ణ అప్పారావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, పెంటకోట వర ప్రసాద్, ఆదారి అప్పారావు, బొడ్డపాటి రాజారావు, కర్రి బలరామస్వామి, దొడ్డి సత్యఅప్పారావు, కొణతాల శ్రీనివాసరావు, ఎస్ఎన్ఎం నాయుడు, రాపేటి తాతారావు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

మింగలేక.. కక్కలేక..!

(మొదటిపేజీ తరువాయి)

నాలుగేళ్ల ఎదురుచూపులు ఫలించలేదు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అంటూ బదులుగా వచ్చిన ప్రత్యేక ప్యాకేజీ అంశం కూడా బడ్జెట్‌లో ప్రస్తావనకు రాలేదు. ప్యాకేజీ మాత్రమే కాదు విశాఖకు రైల్వేజోన్, రాజధాని నిర్మాణానికి నిధులు తదితర విభజన హామీలకు సంబంధించి ఏపీకి ఎటువంటి కేటాయింపులు బడ్జెట్‌లో లేవు. దీంతో రాష్ట్ర అధికార పార్టీ అధినేత సై అంటే రాజీనామాకు సిద్ధంగా ఉన్నట్లు టీడీపీ ఎంపీలు అవంతి శ్రీనివాస్, జేసీ దివాకర్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. మరో టీడీపీ ఎంపీ సుజనా చౌదరి మాత్రం ఈ విషయంపై కేంద్రంతో చర్చలు జరిపి సాధించుకుందామని వ్యాఖ్యానించారు.

మరోవైపు ప్రతిపక్ష వైసీపీ ఎంపీలు సైతం కేంద్రం తీరుపై పెదవివిరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా బడ్జెట్ వెలువడిన తరువాత ప్రత్యక్షంగా ఎటువంటి అభిప్రాయాన్ని వెలిబుచ్చలేదు. లోలోపల అసంతృప్తితో ఉన్నప్పటికీ ఎటువంటి నిరసన తెలియని స్థితిలో అధికార, ప్రతిపక్ష అధినేతలు ఉన్నట్లు స్పష్టమవుతున్నాయి. ఇదే అవకాశం, అదును చూసుకునే బీజేపీ కూడీ ఏపీకి మొండిచేయి చూపిందని ఇతరపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శలు చేస్తున్నాయి. జగన్ తనపై ఉన్న కేసులకు భయపడి కేంద్రాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నట్లు అధికారపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. "ఓటుకు నోటు" కేసుకు వల్లే సీఎం చంద్రబాబు కూడా బీజేపీని నిలదీయలేకపోతున్నారని ప్రతిపక్షం ఎద్దేవా చేస్తున్నది.ఎన్ని నిధులిచ్చినా పేరంతా చంద్రబాబుకే వెళ్తోందన్న కారణంతోనే ఏపీకి కేంద్రం బడ్జెట్‌లో మొండిచేయి చూపించిందని కొంతమంది ఆరోపిస్తున్నారు. బీజేపీకి ఎలాగూ ఏపీలో కేడర్ లేదు కనుక రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ గెలిచినా ఓడినా బీజేపీకి వచ్చే ప్రమాదం ఏమీ లేదు. అవసరమైన ఏ పార్టీతోనైనా పొత్తు పెట్టుకునే అవకాశం ఇరుపార్టీలు కల్పిస్తున్నాయి. దీంతో ఇప్పటికిప్పుడు ఏపీకి నిధులు, ఇతర ప్యాకేజీలు కేటాయించకపోయినా ఫరవాలేదనే భావన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రాజధాని నిర్మాణానికి ఇంకా సమయం ఉందనే ఆలోచనలో కేంద్ర పెద్దలు ఉన్నట్లు ఇటీవల టీడీపీ అధికార ప్రతినిధి కంభంపాటి రాంబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగేళ్లగా కొనసాగుతోన్న ఆశలపై ఈ బడ్జెట్ కూడా నీళ్లు చల్లడంతో జనాల్లో తీవ్ర వ్యతిరేకతలు వ్యక్తమవుతున్నాయి. వారి స్పందనను బట్టి నిర్ణయం తీసుకునేందుకు అధికారపక్షం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీలు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు చర్చిస్తున్నప్పటికీ ప్రజాగ్రహం రాజుకోకుండా ఎటువంటి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. అధికారపక్షంపై చేస్తున్న విమర్శల దాడిని కేంద్రంపై చూపించేందుకు వైసీపీకి సైతం ప్రజలమద్దతు తోడవ్వాల్సిందే...!

పొలం తవ్వి.. కాసులు పండిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

చేసేవారు లారీలు కొనుగోలుచేసి వాటిద్వారా ఇసుక తరలిస్తున్నారు.మొదట్లో ఎడ్లబండ్లు,ట్రాక్టర్లు,అద్దెలారీల్లో వ్యాపారంచేసే మాఫియాగ్యాంగ్ కోట్లకు పడగలెత్తి లారీలు కొనుగోలుచేసి విచ్చలవిడిగా పగలు రాత్రి తేడాలేకుండా ఇసుకను తరలించేస్తున్నారు. ఇసుక త్రవ్వకాలకారణంగా వద్దాదినదిలో గతంలో ఇసుకత్రవ్వకాలవలన ఏర్పడిన గుంటల్లో పడి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు, మరోబాబు మరణించినా ఈప్రాంతంలో ఇసుక మాఫియా ఆగడాలు ఆగడం లేదు. స్థానిక తహసిల్దార్‌కు ఇసుకమాఫియా నుంచి భారీగా ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలున్నాయి. అలాగే అన్నిశాఖల వర్గాలకు, స్థానిక నాయకులకు నెలసరి మామ్మూళ్ళు అందడంతో చూసిచూడనట్లు వదిలేస్తున్నారు. గత అక్టోబర్‌లో హోంమినిస్టర్ చినరాజప్ప చోడవరంప్రాంతం సందర్శించినపుడు ఇసుక అక్రమ రవాణాను అరికట్టమని గట్టిగా అధికారులకు చెప్పినప్పటికీ వారంరోజులు విడులు సక్రమంగా నిర్వర్తించి తర్వాత మామూలు పందాకి వచ్చేశారు. ఈప్రాంతం నుంచి కేబీరోడ్డు మీదుగా చోడవరం, అనకాపల్లి తదితర ప్రాంతాలకు విరివిగా ఇసుకను తరలిస్తున్నారు. ఉదయం వేళల్లో పిల్లలు పాఠశాలలకు వెళ్ళే సమయం కావడంతో రోడ్లపై తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. గ్రామాలమధ్య లోంచి పెద్దపెద్ద లారీలతో ఇసుక తరలించడంతో సామాన్య ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ ప్రాంతలతో పాటు మాడుగుల మండలంలో వీరవిల్లిఅగ్రహారం, పోతనపూడి గ్రామాలనుంచి కూడా ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. ఇసుక అక్రమ రవాణాదారులు గ్రూపులుగా ఏర్పడి వద్దాది, చోడవరం మండలం గౌరీపట్నాలలో కొట్టుకోవడం జరిగింది.దీనివల్ల శాంతిభద్రతల విఘాతం కూడా కలుగుతోంది. స్థానిక వీడియో జర్నలిస్టులు కవరేజీకి వెళితే భౌతికదాడులు చేయడం, సదరు విలేఖరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా కేసునమోదౌడం, స్థానికనాయకుల చొరవతో విలేఖరు కేసు వాపసు తీసుకోవడంకూడా జరిగింది. అ ఇసుక అక్రమ రవాణా వలన కోట్ల రూపాయిల ఖర్చుతో నిర్మించిన వెదుర్లగెడ్డ, వద్దాది పెద్దేరు, తాచెరు వంతెనలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. జిల్లా కలెక్టరు ప్రత్యక్షంగా సందర్శించి పూర్తిస్థాయిలో ఇసుకదందాను నిర్మూలిస్తే గాని సమస్యపరిష్కారం కాదని స్థానిక రైతులు,మహిళలు,ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామస్థాయిసర్పంచ్, ఎంపీటీసీ,జెడ్‌పీటీసీ లప్రమేయం వుండటంతో అధికారులు చూసిచూడనట్లు వదిలేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుకను ఉచితంగా ఇస్తున్నాం అని ప్రకటించి ఖజానాకు రావల్సిన రూ.200కోట్లు వదులుకున్నారు. కాని ఆ నగదు అంతా పసుపుచొక్కా వేసుకున్న తమ్ముళ్ళ జేబుల్లోకి వేరే రూపంలో వెళ్ళిపోతోంది. పద్మనాభం మండలం నుంచి పాయకరావుపేట మండలం వరకూ వున్న చిన్న నదులు,గెడ్డలు కాకుండా పెద్దనదులుగా వున్న తాండవ,శారదా,వరహా నదుల పరీవాహక ప్రాంతాల్లో వున్న ఉసుకను అక్రమంగా పరిమితులకు మించి తవ్వేసి నిల్వలు వేసి అమ్ముకుంటున్నవారిలో ప్రముఖంగా టీడీపీ శ్రేణులే అధికంగా కనపడతారు.ఇసుక వ్యాపారులే రాజకీయాల్లోకి వచ్చారా? రాజకీయ నాయకులయ్యాక ఇసుక వ్యాపారం ప్రారంభించారా అంటే ఖచ్చితంగా చెప్పలేం కాని బుచ్చియ్యపేట మండలంలోని పలు ప్రాంతాల తోపాటు చోడవరం, గవరవరం, అంభేరుపురం, గౌరీపట్నం, బోగాపురం, జుత్తాడ, రామజోగి పాలెం, బెన్నవోలు, పిఎస్ పేట,పద్మనాభం మండలంలో పాండ్రంకి, సామివలస, మునివానిపేట, రవుతులపాలెం, పొట్నూరు, బోని, ముద్ది గోస్తనీనది తీం ప్రాంతాల్లో వున్న గ్రామాల్లో ఉసుక తవ్వకాల్లో తెలుగుతమ్ముళ్ళ హవా కొనసాగుతోంది. ఈప్రాంతాల్లో ఇసుక దందాని అరికట్టడంలో సంబంధితశాఖల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పకతప్పదు. పర్యావరణ పరిమితులుదాటి ఇసుక లోతుగా తవ్వేయడం వలన భవిష్యత్తు తరాలకు తీవ్ర విఘాతం ఏర్పడుతోంది. భూమిలో నీటినిల్వలు తగ్గిపోయి సాగుకు కావల్సిన నీరు నదులగుండా ప్రవాహం జరగదు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ఇసుకమాఫియాకు అడ్డుకట్ట వేయాలని, అక్రమరవాణాదారులపై క్రమినల్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఉలిక్కి పడ్డ ఉక్కు నగరం

(మొదటిపేజీ తరువాయి)

కొట్లాట జరిగింది. ఈ సంఘటనలో జాకీర్ సింగ్ తన వద్ద ఉన్న ఇనుపరాడ్‌తో పారాసింగ్ తలపైన, చాతిపైన బలంగా కొట్టాడు. దీంతో పారాసింగ్ అక్కడికక్కడే నెలకూలి మృతిచెందాడు. కలకత్తానుంచి హేరీకాఫ్ట్ మేళాలో స్టాల్స్ నిర్వహించేందుకు పారాసింగ్ ఇక్కడికి వచ్చాడు. స్టాల్ ఏర్పాటు విషయంలో డేరా వేసే విషయంలో తలెత్తిన వివాదం ప్రాణాలను బలిగొంది. విషయంల తెలిసిన వెంటనే స్టీలుప్లాంట్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకొని విచారణ ప్రారంభించారు. హత్యకు వినియోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందుతున్ని అదుపులోకి తీసుకొన్నారు. మృతదేహాన్ని అటాప్సీ కోసం విశాఖ కింగ్‌జార్జ్ ఆసుపత్రికి తరలించారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

దళిత తేజం పోస్టర్ ఆవిష్కరణ

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: తెలుగుదేశం ప్రభుత్వం దళితుల అభ్యున్న తకు కట్టుబడివుందని ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పువ్వా విజయకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్ఐసీ బిల్డింగ్ అంబేద్కర్ విగ్రహం దరి చంద్రన్న ముందడుగు 'దళిత తేజం' తెలుగుదేశం కార్యక్రమ పోస్టర్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపూజ, కార్యనిర్వాహక కార్యదర్శి ఈతలపాక సుజాత, పెద్దాడ పోలరావు, వీర్రాజు, నాగ మల్లేశ్వరీ, ఆకుల ఆనంద్, రాజబాబు, శరత్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
శనివారం 3-2-2018



బడ్జెట్‌లో ఏపీకి తీరని అన్యాయం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి తీరని అన్యాయం జరిగిందని వైకాపా రాష్ట్ర అధికారి ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి అన్నారు. జగదాంబ దరి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఊసేలేదని, ప్రత్యేక ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించలేదని, వెనుకబడిన ప్రాంతాలను విస్మరించారని అన్నారు. విభజన చట్టంలో హామీలను తుంగలోకి తొక్కారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టలేద న్నారు. చంద్రబాబు కేంద్రాన్ని నిలదీయడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైకాపా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తలు సత్తి రామకృష్ణారెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, టీడీపీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి మోసం చేసిన బీజేపీ, టీడీపీ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర అధ్యక్షుడు కర్రి ఆదిబాబు కోరారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో యువత యూనియన్ బడ్జెట్‌లో ప్రత్యేక హోదా ప్రకటిస్తారని, ప్రత్యేక ప్రోత్సహకాలు ప్రకటిస్తారని, తద్వారా ఉద్యోగఅవకాశాలు కలుగుతాయని ఎదురుచూసిన ఆంధ్రా ప్రజలకు ఆశలతో నీళ్ళు జల్లారని మండిపడ్డారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జెట్లీ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో విశాఖకు రైల్వేజోన్ ప్రకటించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కనీసం చివర బడ్జెట్ కూడా రాష్ట్రానికి అన్యాయం చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, అధికార ప్రతినిధి తరుగా గోపాలకృష్ణ, ఎం. వెంకటరమణ, డి. వెంకటరమణ, పి.బేజాబాబు, పి. వేణుగోపాలరావు, జె. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తూ కార్మికుడి మృతి



విశాఖక్రైం,న్యూస్‌లీడర్: నగరంలోని సంపత్ వినాయకుడి గుడికి సమీపంలో గురువారం ఉదయం ఒక వ్యక్తి ప్రమాదవశాత్తూ మృతి చెందా డు. పతివాడ బుల్లిబాబు (50) అనే కార్మికుడు రోడ్డు తవ్వే పనుల్లో ఉండగా ఒక పెద్ద బండ రాయి అతనిపై పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. సీతంపేట ఆర్ & బి కాలనీకి సమీపంలో నివసించే అతను కూలి పని ఆధారంగా జీవిస్తాడు. ఇప్పుడు అతని మృతితో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఆయన మృతి వార్త తెలుసుకున్న కుటుంబీకులు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. కేసు దర్యాప్తులో ఉంది.

జాతీయ బాడీలిఫ్టింగ్‌లో అవినాష్‌కు బంగారు పతకం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: 9వ జాతీయ స్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో విశాఖ జిల్లాకు చెందిన బాడీ లిఫ్టర్ ఎస్. అవినాష్‌రెడ్డి సీనియర్స్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. అలాగే 45సంవత్సరాలకు పైబడిన విభాగంలో బి.ఆనందరావు ,50సంవత్సరాలకు పైబడిన కేటగిరిలో ఎం.ఆనందరావు రజితపతకాలను దక్కించుకున్నారు. విజేతలను ఏపీ బాడీ లిఫ్టర్స్ సంఘ అధ్యక్షులు ఎస్.ఎస్. శివ శంకర్, ప్రధాన కార్యదర్శి కిలాని గణేష్, జిల్లా బాడీ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు డీవీఆర్ ప్రసాద్, గుండు సురేష్‌బాబు అభినందించారు.

ముగ్గురు నాయుడులు ఏపీని ముంచేశారు

ప్రజలకు క్షమాపణ చెప్పాలి

బడ్జెట్‌లో ఏపీకి తీరని అన్యాయం

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

బొలిశెట్టి సత్యనారాయణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయు డు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ హరిబాబు రాష్ట్రాన్ని ముంచేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ ఆరోపించారు. నగరంలోని ఓ హోట ల్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హెూదా పదేళ్ళు అని ఒకాయన అంటే, కాదు పదిహేనేళ్ళు కావాలంటూ మరొకాయన ప్రజల ముందు ప్రగల్భాలు పలికార న్నారు. దొందుకు దొందే అన్నట్టు గత నాలుగేళ్ళుగా ఇద్దరూ నిరంతరం ప్రజలను తప్పుదారి పట్టించారనే విషయం కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రాకు చేసిన కేటా యింపులు బహిర్గతం చేసాయన్నారు. అడ్డగోలుగా విభజించబడ్డ ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలబడతామని సాక్షాత్ ప్రధాన మంత్రి దాదాపుగా ప్రతీ సమావేశంలో నూ ప్రకటిం చారని, అది నేడు నీటి మూటలుగా తేలిందన్నారు. ఒక ప్రక్క రాజధాని నగర నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంపూర్ణ ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రకటనలన్నింటిని గాలికి వదిలేశా రని ఎద్దేవాచేశారు. వెంకయ్యనాయుడు, చంద్రబాబు నాయుడులు ఒకరి నొకరు పొగుడుకోడానికే నాలుగేళ్ళ విలువైన సమయాన్ని వృధా చేసారన్నారు. రాజధాని నగర నిర్మాణానికై చంద్రబాబు నాయుడు తిరగని విదేశం లేదని, ఆ ధనమంతా ప్రజలు చెల్లించిన పన్నులు కాదా అని ప్రశ్నించారు. విభజన బిల్లులో అవి లేవు, ఇవి లేవు అని డిమాండ్ చేసి కాంగ్రెస్ పార్టీ పై అభియోగాలు మోపే ఈ నాయుడులు.. బిల్లులో పెట్టిన విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యంగా చెందారన్నారు. ఇతరులపై తప్పులు ఎంచి చూపే వీరు తమ తప్పులను తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాన్నారు. అయితే రాష్ట్ర ప్రజలు వీరిద్దరి కుట్రను పసిగట్టారన్నారు. "విభజన బిల్లులో ప్రత్యేక హెూదా ఐదేళ్ళే ఉందని, తాము అధికారం లోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు పదేళ్ళ కాలం పాటు ప్రత్యేక హెూదా అవకాశం కల్పిస్తామని సాక్షాత్తు రాజ్య సభలో నాటి సభ్యుడు ఎం. వెంకయ్యనాయుడు చేసిన ప్రకటన భారతీయ జనతాపార్టీకి గుర్తు లేకపోవచ్చు. అయితే ఏ సభలో అయితే వెంకయ్యనాయుడు అలాంటి హామీ ఇచ్చారో ఇప్పుడు అదే సభకు ఆయన అధ్యక్షునిగా ఉన్నారు. కనీసం ఇప్పుడైనా నాటి హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేయక పోవడం దురదృష్ట కరం" అని బొలిశెట్టి పేర్కొ న్నారు. అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హెూదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజి ఇస్తామంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు సమర్థించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు ప్రజలకు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నిం చారు. చంద్రబాబు, వెంకయ్యనాయు డుకి తోడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎంపీ కె. హరిబాబు తోడయ్యార న్నారు. ఆయనను ఏ విషయం గురించి అడిగినా కనీసం నోరు విప్పిన సందర్భాలు చాలా అరుదుగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం ఆయనకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. పార్టీ అధిష్టానం చెప్పిన దానికి తలూప డం తప్ప మారు మాట్లాడక పోవడం శోచనీయ మన్నారు. మరో వైపు ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగన్ కూడా తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారమే లక్ష్యంగా రాష్ట్రంలో పర్యటన చేస్తూ కేవలం ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలకే పరిమితమయ్యార న్నారు. ప్రధానంగా అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు, ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇరువురు పలు కేసుల్లో చిక్కుకున్న కారణంగా కేంద్ర ప్రభుత్వాన్ని వీరు ప్రశ్నించే అవకాశం కోల్పోయార న్నారు. మరో ప్రక్క రానున్న ఎన్నికల్లో అధికారం కోసం తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు కేంద్రంలోని భారతీయ జనతాపార్టీపై విమర్శలు చేయకపోవడం ఆయా పార్టీలు ఆంధ్ర ప్రదేశ్ కు చేస్తున్న ద్రోహమన్నారు. రాష్ట్ర విభజన ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని బొలిశెట్టి సత్యనారాయణ ఆరోపించారు. విభజన చట్టంలో పొందు పరిచిన ప్రత్యేక హోదా, రైల్వే జోన్, ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు ఇలా అన్ని పేపర్ల వరకే పరిమితం చేసారన్నారు. ఇందుకు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రం లో ఉన్న టీడీపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం..

కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇచ్చి తీరుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి తీరుతుందని చెప్పారు. 2017లో గుంటూరులో నిర్వహించిన సభలో రాహుల్ గాంధీ ఏపీకి ప్రత్యేక హోదా రావాల్సిందేనని స్పష్టం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి తీరుతామని చెప్పారని అన్నారు. బీజేపీ, టీడీపీల వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల సమయంలో తమ ఓటుతో వారికి సరైన గుణ పాఠం చెప్తారని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని స్పష్టం చేశారు.

ఆకట్టుకున్న ఫోటో ట్రేడ్ షో



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఫోటో ట్రేడ్ షో మధురవాడ వైజాగ్ కన్వెషన్ సెంటర్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌కు చెందిన ఎడిట్ పాయింట్ సంస్థ, బాలు ఈమేజ్స్, సంస్థలు విశాఖ ఫోటో ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సహకారంతో ఈ షోను ఏర్పాటు చేశాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫోటో ట్రేడ్ షోను వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు , కన్నన్ అధినేత నరసింహారావు, విజయనగరం పోలీస్ కళాశాల డైరెక్టర్ రాజా శిఖామలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఆరు రాష్ట్రాలకు చెందిన 200 సంస్థలు ఈ షోలు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి షోల వల్ల సాంకేతిక ఆలోచనలు చర్చించుకోవడంతో పాటు వ్యాపార రంగంలో అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిట్ పాయింట్ రమేష్, వెంకటేష్, లోకేష్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వాసుపల్లి జన్మదిన వేడుకలు





విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తెలుగుదేశం పార్టీ విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షుడు, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. 104 ఏరియాలో గల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, శ్రేయభిలాషులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ కేక్ కటింగ్ చేయించి గజ మాలలతో ఎమ్మెల్యేను సత్కరించుకుని వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సేవకు తన జీవితం అంకితమని, నిరంతరం ప్రజల శ్రేయస్సుకు టీడీపీ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు చేరేవిధంగా కృషిచేయడం జరగుతుందన్నారు. తనకోసం వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏయూలో....

విశాఖ అర్బన్ జిల్లా తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఆంధ్రయూనివర్సిటి పరిపాలన భవనం ప్రధాన ద్వారం వద్ద ఘనంగా జరిపారు. వర్సిటి లోని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యములో ఈ వేడుకలు జరిపారు. తమకు శుభాకాంక్షలు తియజేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నా న్నట్లు శాసన సభ్యులు గణేశ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా టి.సాయి, బలరాం,బండారి దేముడు, అమరేంద్ర,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ మోలీ బడ్జెట్‌తో కార్మికులకు అన్యాయం



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మోడీ మోలీ బడ్జెట్‌తో రాష్ట్రంలో పలు వర్గాలతో పాటు కార్మికులుకు తీవ్ర అన్యాయం చేసిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కోటీ ఆశలతో అసంఘటిత రంగంలో వున్న కార్మిక వర్గం కోట్లాది మంది కార్మికులు పోరాటం చేస్తావుంటే కనీసం వేతనాలు పెంపు గాని, ఈఎస్ఐ పెంచడం, పీఎఫ్ వంటివి కూడా కార్మికులకోసం ప్రవేశపెట్టకుండా కార్పోరేట్ సంస్థలకు ఊడిగా చేసే విధంగా వుందన్నారు. చంద్రబాబు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. దేశంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు ఒక్కరూపాయి కూడా పెంచకుండా ఏసీ రూంల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఐదేళ్ళ కొకసారి లక్షల రూపాయాలు పెంచుకోవాడానికి సిగ్గు వేయడంలేదా అని ప్రశ్నించారు. విశాఖకు, ఆంధ్రాకు ఇంత అన్యాయం జరుగుతుంటే టీడీపీ నాయకులు స్పందించకుండా వుండటం దారుణమన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్ట్ నిధులు, తదితర రాష్ట్ర విభజన హామీలు రాబొట్టుకోవాడానికి కేంద్రంపై పోరాటడానికి కార్మికులతో కలిసి పోరాడుతారా లేక బీజేపీతో పదవుల కోసం వుంటారా ప్రజలు కావాలో చంద్రబాబు తేల్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి ఎం. మన్మధరావు, జిల్లా నాయకులు ఎస్‌కె. రెహ్మాన్, కె. సత్తిబాబు, పి. అప్పారావు, కెజె. సుభాకర్, మల్లేష్, గోవింద్ పాల్గొన్నారు.

ఆటలతోనే ఆరోగ్యం



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఆటలతోనే ఆరోగ్యం సాధ్యమని ప్రతిఒక్క విద్యార్థి ఆటలలో పాల్గొనాలని యలమంచిలి ఎంఎల్‌ఏ పంచకర్ల రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఇంధిరాప్రియదర్శిని స్టేడియంలో డాల్ఫిన్ ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో విజేఎఫ్ సహకా రంతో సత్యన్నారాయణ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారం భించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలకు కూడా అధికప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేకనిధులు కేటాయించి ప్రోత్సహిస్తుం దన్నారు. గౌరవఅతిథి ఏయూ వీసీ ఆచార్య నాగే శ్వరావు మాట్లా డుతూ ఉత్తరాంధ్రా మూడు జిల్లాలనించి 19 జట్లు ఈటోర్నీలో పాల్గొంటున్నా యన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈపోటీలు నిర్వహించడం, విజేతలకు నగదు ప్రోత్సాహకాల అందించడం అభినందనీయమ న్నారు. ఆర్గనైజర్ ఎం శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల నాల్గవ తేదీ వరకూ మూడురోజులపాటు ఈపోటీలు సాగు తాయని,గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహకాల తోపాటు,మెమెంటో సర్టిఫీకెట్ లను అందిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ స్పోర్ట్స్ డైరెక్టర్ విజయమోహన్,విజెఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు,సోడిశెట్టి దుర్గారావులు పాల్గొన్నారు.

యోగా టీచర్ హత్య కేసు ముద్దాయిల అరెస్టు

దండుపాళ్యం సినిమా ప్రభావంతో గ్యాంగ్‌గా ఏర్పడి నేరాలు

వివరాలు వెల్లడించిన ఏసీపీ లంకా అర్జున్



ఎన్.ఏ.డీ, న్యూస్‌లీడర్: గత వారం ఆర్ .అండ్ .బీ. కూడలి వద్ద జరిగిన యోగా టీచర్ పొలమర శెట్టి వెంకటరమణ హత్య కేసులో నిందితులను పోలీసులు శుక్రవారం కంచర పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ చేసారు.వీళ్లు బర్మా క్యాంప్ ప్రాంతానికి చెందినవారని పోలీసు లు తెలిపారు . ముఖ్యంగా హత్య యత్నంలో పాల్గున్న వారంత దండు పాళ్యం సినిమాని ఆదర్శంగా తీసుకుని నేరాలకు పాల్పడు తున్నారని చెప్పారు. ఆ క్రమంలో సుపారిలు తీసుకుంటూ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలుసుకున్న పోలీస్ లు మొత్తం ఆరుగురు నిందితులను గుర్తించి అందులో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నరు .నిందితు లందరి పైన ఇప్పటికే పలు స్టేషన్లలో కేసుల్లో నిందితులుగా వున్నారని తెలుస్తుంది. ఇదిలా వుండగా అదుపు లోనికి తీసుకున్న నలుగురు నిందితుల్లో ముగ్గురిని పెందుర్తి హత్య కేసులో కీలకంగా వ్యవహరించినవారని చెప్పారు. .ఈ విలేకరుల సమావేశంలో ఏసీపీ లంక అర్జున్ మాట్లాడుతూ ఈ హత్య కేవలం వృత్తిపరమైన కక్షలతో జరిగాయని తెలిపారు .పొలమరశెట్టి వెంకటరమణ హత్య కేసులో 5 గురు నిందితులను అరెస్టు చేశామని రమేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని చెప్పారు.మరో ముద్దాయి అయిన కిల పర్తి ఈశ్వరావు వియత్నాంలో ఉన్నాడని తెలిపారు . ఆయ న తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది కాలంగా పొలమ రశెట్టి వెంకటరమణ కిలపర్తి ఈశ్వరావు ఇరువురు వియ త్నాంలో యోగా మాస్టర్లుగా వృత్తిని నిర్వహిస్తున్నారు.వృత్తి పరమయిన పోటీతో ఒకరిపై ఒకరు ద్వేషాన్ని పెంచుకు న్నారు.ఈ నేపథ్యంలో గత ఏడాది పొలమరశెట్టి వెంకటర మణ తల్లి విశాఖలో మృతి చెందడంతో ఆయన విశాఖ వచ్చాడు.ఇదే అదునుగా తన తండ్రి అయిన కిలపర్తి వెంకటరావు కు జరిగిన సంగతి వివరించి తిరిగి వియత్నం పొలమరశెట్టి వెంకట్రావు రాకుండా చేయాలని అన్నారు .దానితో కిలపర్తి వెంకటరావు తనదైన ధోరణిలో గోపాల పట్నం పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు చేయిం చాడు. దాంతో పోలీసులు పొలమరశెట్టి వెంకటరమణ పాసుపోర్టు ని సీజ్ చేయించారు .ఇరువురు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడంతో గొడవలు ప్రారంభమై మయ్యాయి .వచ్చి ఏడాదిన్నర కావడముతో పలు కేసులు తో ఇరుక్కు పోవడముతో చేసేది ఏమీ లేక కిలపర్తి వెంకట్రావు తో రాజీ ప్రయత్నాలు చేశాడు. దీనికి 2 లక్షలు రూపాయలు తీసుకొని కేసులు ఉపసంహారణకు ఇరువురికి ఒప్పందం కుదిరింది. అప్పటికే కేసు మొత్తం కొంత సొమ్మును తీసుకున్న కిలపర్తి వెంకట్రావు రాజీ కి రాకపోగా హత్య జరిగిన రాత్రి రాజీ పప్పందా పత్రాలు తీసుకురమ్మని చెప్పాడు .దానితో పత్రములు తీసుకొని వస్తుండగా అప్పటికే పథకం ప్రకారం కిలపర్తి వెంకటరావు లక్ష 1.50 వేలకు పొలమరశెట్టి వెంకట రమణను హత్య చేయుటకు సిద్ధముగా ఉంచిన గొర్లె అజయ్ కుమార్, కళ్యాణ్ అలియాస్ (ధనంజయ్)వైకుంఠరావు ,(అలియాస్ రూపు) అనిల్ కు మార్, ప్రసాదరావు, రమేష్‌లతో ఒక్కసారిగా దాడి చేయిం చాడు. ఈ దాడిలో పొలమరశెట్టి వెంకట్రావు యోగ గురువు అక్కడికి అక్కడే మృతి చెందాడు .ఇది ఇలా ఉం డగా తనకు ఇవ్వవలసిన నగదును కిలపర్తి వెంకటరావు ఇవ్వక పోవడంతో అజయ్ , అనిల్ లు కలసి బర్మా క్యాంపు వద్ద దాడి చేసి హత్య ప్రయత్నం చేసారు. ఈ కేసును నగర ప్రజల శాంతి భద్రతల రీత్యా ఛాలెంజ్ గ తీసుకున్న వెస్ట్ ఏసీపీ లంక అర్జున్ కంచరపాలెం సి ఐ చంద్రశేఖర్, ఎయి ర్పోర్ట్ జోన్ సీఐ మళ్ల శేషు ఆధ్వర్యములో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసారు. పెందుర్తి వద్ద కొండద వృక్షలు కొండ వాలు ప్రాంతములో మద్యం సేవిస్తూ అనుమానాస్పదంగా ఉన్నారని ఎయిర్‌పోర్టు జోన్ సీఐ కు సమాచారం రావడముతో హుటాహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు హత్య కేసు ముద్దాయిలు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వెంకట రమణ హత్య ను తామే చేశామని , సుపారీ ఇవ్వని కారణముగా కిలపర్తి వెంకటరమణపై దాడి చేశామని అజయ్, అనిల్ ఒప్పుకున్నారని జాయింట్ సీపీ రవి కుమార్ మూర్తి మీడియాకు తెలిపారు. ఈ హత్య కేవలం వృత్తిపరమైన పోటీతత్వం వల్లే జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో రమేష్ అనే ముద్దాయి పరారీలో ఉన్నాడని అలాగే కిలపర్తి కిలపర్తి ఈశ్వర్రావు వియత్నాం లో ఉన్నాడని ఈ కేసులో ప్రధాన ముద్దాయి కిలపర్తి వెంకట రమణ కెజిహెచ్ లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. 5 గురు ముద్దాయిల్ని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక కార్ బైక్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ హత్య వారం రోజుల్లోనే నిందితులను పట్టు కున్న పోలీసులను డిసిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎయిర్‌పోర్టు జోన్ సిఐ మళ్ల శేషు కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ ఎస్సైలు నరసింగరాజు ,సూర్య నారాయణ , జె.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

బ.తదియ ప.10:38 వరకు
పుబ్బ ప 11:14 వరకు
వర్జ్యం సా. 6:10 నుండి 7:43 వరకు
దు.ము: ఉ. 6-20 నుండి 8-05 వరకు
రా.కా: ప. 9-14 నుండి 10-48 వరకు

సమగ్రత కరవు

వ్యవసాయరంగంలో యాంత్రీకరణ ప్రవేశించి, సామూహిక క్షేత్రాలకు రంగం సిద్ధమవుతున్నది. ప్రచ్ఛన్న నిరుద్యోగాన్ని రూపుమాపడం, మానవ వనరుల సంపూర్ణ వినియోగం, వలసలు లక్ష్యంగా చూస్తే సమా జంలో సగం ఉండే మహిళల ఉపాధి కల్పన ప్రాధాన్యం పొందుతున్నది. స్వయం సహాయక బృందాలు సంప్రదాయ జీవనోపాధి నుంచి మహిళలను బయటపడేసి, ఆధునిక ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడానికి బాట వేయా లి. ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి విభిన్నరంగాలలో ఈ బృందాల ప్రాధాన్యం విస్మరించలేనిది. కానీ తాజా బడ్జెట్ వీటికి తగిన ప్రాధాన్యాన్ని ఇవ్వడంలో విఫలమైంది. దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిని రేకెత్తించిన కేంద్ర బడ్జెట్ సాదా సీదాగా ఉండి నిరాశపరిచింది. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు వంటి కీలకమైన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో కొత్తగా బడ్జెట్‌లో కనిపించేది ఏమీ లేదు. ప్రభుత్వం ఆశించిన రీతిలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య భారీగా పెరిగిందనేది ఆర్థిక సర్వేలోనే ప్రభుత్వం వెల్లడించింది. కొన్నేం డ్లుగా మధ్యతరగతిపై పన్నుల భారం మోపుతూ కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించే పోకడ కనిపిస్తున్నది. ఇదే క్రమంలో చిన్న పరిశ్రమలకు ఈసారి 25 శాతం కార్పొరేట్ ట్యాక్స్ తగ్గిపోయింది. వ్యవసాయ, గ్రామీణ రంగా లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఆర్థికమంత్రి జైట్లీ తమ బడ్జెట్ ప్రసంగంలో చెప్పుకున్నారు. కానీ ఈ వ్యవసాయ రంగ సంక్షోభానికి తగిన రీతిలో పరిష్కారాలు సూచించలేక పోయారు. బడ్జెట్ లో జనరంజక విధా నాలు పెద్దగా లేనప్పటికీ, పేదలకు వైద్య బీమా ప్రపంచంలోనే అతి పెద్దది గా చెబుతున్నారు. కానీ ఇది ప్రజల అనారోగ్య సమస్యకు తగిన చికిత్స కాదు. 125 కోట్లకు పైగా ఉన్న దేశ జనాభాలో అత్యధిక శాతం పేదలే. వీరికి వైద్యం అందుబాటులోకి తేవడం సభ్య సమాజ లక్షణం. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠం చేయడం ద్వారానే ఇది సాధ్యపడుతుంది. కానీ పేదలకు వైద్యం పేర వసూలు చేసే ప్రజాధనం సర్కార్ దవాఖానలను బలోపేతం చేసే బదులు ప్రైవేట్ రంగాన్ని పెంచి పోషిస్తాయనడంలో సందేహం లేదు. వ్యవసాయరంగాన్ని మెరుగుపరుచడానికి, గ్రామీణ ప్రాంత అభ్యున్నతికి వీలుగా 14. 34 లక్షల కోట్లు ప్రకటించినట్టు ఆర్థిక మంత్రి జైట్లీ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఉపాధి కల్పన, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, గ్రామీణ మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్న ట్టు జైట్లీ వెల్లడించారు. దేశవ్యాప్తంగా 22 వేల సంతలను మెరుగుపరుచడానికి రెండు వేల కోట్లు, వ్యవసాయ రవాణా ఏర్పాట్లకు ఐదు వందల కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయ రుణాల కోసం పదకొండు లక్షల కోట్ల మేర కేటాయిస్తున్నట్టు కూడా ఆర్థికమంత్రి వెల్లడించారు. 96 జిల్లాల్లో నీటిపారుదల కొరత తీర్చడానికి 2,600 కోట్లు కేటాయించారు. ఈ ప్రతిపాదనలన్నీ ఆశించదగినవే అయినప్పటికీ, తరిచిచూస్తే సంతృప్తిక రంగా లేవు. తీవ్రస్థాయిలో ఉన్న వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించగల సమ గ్ర చర్యలు ఇందులో లేవు. 2022 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లవుతుందని, అప్పటివరకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోదీ పిలుపు ఇచ్చారని జైట్లీ గుర్తుచేశారు. కానీ గత నాలుగేండ్ల మోదీ పాలన గమనించినా, తాజా బడ్జెట్‌ను పరికించినా మోదీ ఈ లక్ష్యా న్ని సాధించగల సూచనలు కనిపించడం లేదు. 86 శాతం బక్క రైతులేనని చెబుతున్నపుడు వారి అభివృద్ధికి అనుసరించే వ్యూహమేమిటో స్పష్టంగా చెప్పలేదు. యాసంగి పంటకు ఉత్పత్తి వ్యయానికి ఒకటిన్నర రెట్లు కనీస మద్దతు ధర ఇచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు. కానీ దానికి అనుసరించే విధానంపై కసరత్తు చేసినట్టు కనిపించడంలేదు. కరువు ప్రాంతాల పరిస్థితి గమనిస్తే నీటి పారుదల కేటాయింపులు ఏమూలకూ సరిపోవు. రైతుకు గిట్టుబాటు ధర రావడం ఎట్లా అనేదే అసలు సమస్య. పెట్టుబడి ఖర్చు, నిర్వహణ, దిగుబడి, నిలువ, రవాణా, మార్కెట్ హెచ్చు తగ్గుల వంటి అనేక అంశాలతో ముడిపడి ఉన్న అంశమిది. నీటి సౌకర్యం, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండటం, పెట్టుబడి తోడ్పాటు, రుణాలు అం దించడం మొదలైన నిర్దిష్ట చర్యలతో కూడిన వ్యూహం లేకుండా కేటా యింపులు ఫలితాలను ఇవ్వవు. వ్యవసాయరంగం నుంచి, గ్రామీణ ఉపా ధిని విడదీసి చూడలేం. కానీ తాజా బడ్జెట్ వీటికి తగిన ప్రాధాన్యాన్ని ఇవ్వడంలో విఫలమైంది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి గతేడాది వరకు వెల్లడైన గణాంకాల ప్రకా రం చూస్తే- గ్రామీణ ప్రాంతంలో వివిధ రాష్ట్రాలలో తీవ్ర అనిశ్చితి ఉన్నది. వ్యవసాయ సంబంధ ఆందోళనలు 2015లో 65, 255 ఘటనలు సాగితే 2016 నాటికి 61, 796కు పెరిగాయి. ఉత్తరప్రదేశ్, బీహార్, గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడు మొదలుకొని దక్షిణాది రాష్ట్రాల వరకు పలుచోట్ల రైతుల ఆందోళనలు చోటుచేసుకున్నాయి.


ఇది లొసుగుల బడ్జెట్

సామాజిక పరిస్థితుల నేపథ్యంలో బడ్జెట్ కేటా యింపులు, ప్రాధాన్యాలు మరో దేశంలోనైతే పెద్ద కుం భకోణం అయ్యేది. దేశం అల్లకల్లోలం అయ్యేది. కానీ మన ప్రజాస్వామ్యంలో పాలకులతీరును ప్రశ్నిస్తున్న వారే కరువయ్యారు. ఏ రూపంలోనైనా నిరసనగళాలు వినిపిస్తే బెదిరింపులు వస్తున్నాయి. అలాంటప్పుడు నాలుగు లక్షల కోట్ల రక్షణ బడ్జెట్‌తో మనకు భద్రత ఉంటుందని ప్రజలు ఎలా భావిస్తారు? దేశం కూడా రక్షించబడుతుందని ఎలా అనుకుంటారు? జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవ ప్రదర్శనలో భారత సరి హద్దు దళాలు (బీఎస్ఎఫ్) ప్రదర్శించిన ఒం టె ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మన ఆయుధ సంప త్తి, శక్తిని ప్రదర్శించే ఆ ప్రదర్శన మన శక్తి సామర్థ్యాలకు ఒక ప్రతీక. ఆ ఒంటె సాయంతోనే గుజరాత్, రాజస్థాన్ సరిహద్దు ప్రాంత ఎడారిలో టెర్రరిస్టుల చొరబాటును సమర్థంగా మన బలగాలు ఎదు ర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో మన ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టా డు. ఆయన ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రవేశపెట్టినది ఏదై నా ఉన్నదంటే అది రక్షణ బడ్జెట్ మాత్రమేనని చెప్ప వచ్చు. ఎందుకంటే దేశంలోని రాజ కీయపార్టీలన్నీ ఒకే మాటగా నిలిచేది ఒక రక్షణ వ్యవహారాల విషయంలో మాత్రమే. కాబట్టి ఎలాంటి ఒత్తిడిలు, విమర్శలు లేకుండా రక్షణ బడ్జెట్ రూపుదిద్దుకుంటున్నది. అయితే ఈసారి మాత్రం రక్షణ బడ్జెట్ ప్రత్యేకతను సంతరిం చుకున్నది. గతంతో పోలిస్తే బడ్జెట్ కేటాయింపుల్లో అనేక లొసుగులు, లోటు కనిపిస్తున్నది. గతేడాది ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ 3.59 లక్షల కోట్లు రక్షణ బడ్జెట్‌ను కేటాయించారు. ఇందులో 57 శాతం సైన్యానికీ, 22 శాతం వాయు సేనకు, 14 శాతం నావికా దళానికీ, మిగిలిన ఏడు శాతం రక్షణ పరిశోధ న, అభివృద్ధి కోసం కేటాయించారు. ఇలా మన బడ్జెట్‌లో కేటా యించినదంతా రక్షణ కోసమేనని చెప్పుకోవటానికి లేదు. నిజానికి రక్షణ అవసరాలన్నీ అంతర్గతంగా మరో మార్గాల నుంచి పొందుతున్న స్థితి ఉన్నది. అలా గే వివిధ రాష్ట్రాల్లోని గిరిజన, వేర్పాటువాద ఉద్యమాల నుంచి రక్షణ కల్పిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలకు లక్షా 70 వేల కోట్లు కేటాయించటం జరి గింది. వీటికితోడు ఇతర బలగాలను మన ప్రభుత్వాల ఖర్చు నుంచే వెచ్చించటం జరుగుతున్నది. ఈ



నేపథ్యంలో వాస్తవం గా మన దేశంలో రక్షణరంగంలో వ్యయం చేస్తున్నది, కేటాయిస్తున్నది ఎంత అన్నది చూడాల్సిన అవసరం ఉన్నది. ఇది మొత్తం కలిస్తే 4 లక్షల కోట్లకు చేరు తుంది. ఇది మనం చేస్తున్న ఇతర ఖర్చుల్లో ఐదో భాగం మాత్రమే. అలా గే కేంద్ర ప్రభుత్వం వైద్యం కోసం 48 వేల కోట్లు, విద్య కోసం 79 వేల కోట్లు. అయితే ఇక్కడ చర్చనీయాంశమేమంటే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద రక్షణ బలగాల వ్యవస్థ కలిగిన దేశం లో ఇప్పుడు చేస్తున్న కేటాయింపులు సరిపోయినంత స్థాయిలో ఉన్నాయా? అన్నది. అయితే ఇక్కడే మనం మన ప్రాధాన్యాల గురించి చర్చించుకోవాలి. మనం దేనికి ప్రాధాన్యమిస్తున్నామన్న దానిపై ఆధారపడి మన కేటాయింపులుంటాయన్నది వాస్తవం. దేశంలో 38 శాతం పిల్లలు సరైన పౌష్టికాహారం లేక ప్రాణం నిలుపుకోవటానికి అల్లాడుతున్నారు. దేశంలో మూల మూలనా బాలల పరిస్థితి ఇలా ఉంటే.., ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధాల దిగుమతిదారుగా భారత్ అగ్ర భాగాన నిలిస్తే ఆ బాలలకు ఒరిగేదేమిటి? స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అధ్యయనం ప్రకారం 2012-16 మధ్య పెద్ద, మధ్య తరహా ఆయుధాల దిగుమతిలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ప్రపంచం మొత్తం ఆయుధ దిగుమతిలో 13 శాతం మన దేశమే దిగుమతి చేసుకుంటున్నది. ఈ దిగుమతుల కాలాన్ని చూస్తే ఆ కాలంలో కాంగ్రెస్ పాలనలో ఉన్నది. (జాతీ యవాద దృక్పథం లేని పార్టీ అని ఆరోపణలు ఎదుర్కొంటుంది) ఆయుధాల దిగుమతిలో ముందున్నది. కానీ ఆ ఆయుధాలను ఎప్పుడూ వినియోగించింది లేదు. 1971 తర్వాత వాయుసేన విమానాలను ఇప్పటిదాకా ఉపయోగించలేదు. కానీ 59 వేల కోట్లు వెచ్చించి 36 కొత్త యుద్ధ విమానాలను కొనుగోలు చేశారు. గతేడాది చైనాతో డోక్లాంలో ఏర్పడిన ఉద్రిక్తతల నేపథ్యంలో అలాంటి అవసరం ఏర్పడుతుందా అన్న భావన కలిగింది. కానీ ఎలాంటి ఆయుధ వినియోగం లేకుండానే సమస్య పరిష్కారం కావటం మంచి పరిణామం. ఇప్పుడు 1,60,000 కొత్త అసాల్ట్ రైఫిల్స్, కార్బైన్లను ప్రభుత్వం కొనుగోలు చేయటానికి నిర్ణయించింది. ఎందుకంటే సైనిక, రక్షణ బలగాల దగ్గర ఉన్న తుపాకులు పాత కాలంనాటివి. ప్రస్తుత పరిస్థితుల్లో కాలం చెల్లినవి. పశ్చిమ యూరప్‌ను జయించటానికి బయల్దేరిన జర్మనీ బలగా ల దగ్గర అప్పటికి నాలుగు దశాబ్దాల కిందట రూపొందించిన మౌజర్ 98కే రైఫిళ్లతోనే జర్మనీ జైత్రయాత్ర చేసింది. అదే ఆదర్శంగా మన సైన్యా లు నడువాలంటే నేడు పరిస్థితులు అనుమతిస్తాయా అన్నది చూడాలి. వాస్తవానికి గత నలభై ఏండ్లలో భారత-చైనా సరిహద్దులో మన రక్షణ దళాలు ఒక్క బుల్లెట్‌ను కూడా కాల్చలేదు. మరి అలాంటప్పుడు మన దేశం కొత్త ఆయుధాల కోసం ఎందుకు వెంపర్లాడుతున్నట్లు? దీని వెనుక ఉన్న మతలబు ఏమిటి? జనవరి 16కు ఒక రోజు ముందు కొత్త మిసైల్ సిస్టం కలిగిన ట్యాంకులను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటన వెలువడింది. దాని లక్ష్య సామర్థ్యం 5.5 కిలోమీటర్ల నుంచి 8 కిలోమీటర్లుగా చెప్పుకొచ్చారు. అయితే ఈ ట్యాంకుల లక్ష్యం ఎటు, ఎవరిపైకి గురి అన్నది ఆ ప్రకటన తెలుపలేదు. మరో వైపు మన పాలకులు మేక్ ఇన్ ఇండియా గురించి పెద్ద ఎత్తున చెబుతారు. రక్షణ అవసరాలకు అవసరమయ్యే అన్నిరకాల ఆయుధాలను దేశంలోనే తయారు చేసేం దుకు ప్రభుత్వం కృషిచేస్తుందని అంటున్నారు. కాబట్టి మనకు అవసరమైన ఆయుధాలను మనమే తయారు చేసుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నా యనుకో వాలి. అలాగే.. అసర్ రిపోర్టు తేల్చిచెప్పిన దాని ప్రకా రం 54 శాతం మంది విద్యార్థులు ఆహారపదార్థాల ప్యాకెట్లపై ఉన్న వివరాలను చదివి అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. 38 శాతం మందికి డిస్కౌంట్‌ను గణించటం రాదు. 15 శాతం మందికి బ్యాంక్ అప్పులు చెల్లించటం కూడా రారు. ఈ విధమైన విద్యా ప్రమాణాల ఫలితాలు, పర్యావసనాలు మనం నిత్యం ఎదుర్కొంటూనే ఉంటున్నాం.

బుద్ధుడు సందేశాలు



ఆ వర్తకుడు తొలి గృహస్థ బౌద్ధుడు

యశుని మనస్సు మారిపోయింది. బౌద్ధ ధర్మాన్ని స్వీకరించడానికి అతడు సిద్ధంగా ఉన్నాడని గ్రహించి బుద్ధుడు అతనికి దీక్షనిచ్చి సంఘంలో చేర్చుకొన్నాడు. అతడు కాషాయం ధరించి భిక్షువుగా మారిపోయాడు. వారిద్దరూ బౌద్ధ సిద్ధాంతం గురించి చర్చిస్తుండగా యశు ని తండ్రి, కుమారుని వెదుక్కుంటూ అక్కడికి వచ్చాడు. ప్రభూ! నా కుమారుడైన యశుని మీరు చూశారా? అని అడగ్గా బుద్ధుడిలా చెప్పాడు. లోపలికి వచ్చి చూడండి. మీ కుమారుడు కనిపిస్తాడు. యశుని తండ్రి సంతోషంతో వచ్చి కుమారుని చెంతనే కూర్చున్నాడు. కాని యశుని గుర్తు పట్టలేదు. బుద్ధుడు అక్కడ గుమికూడిన వారికి తన సిద్ధాంతాన్ని వివరించి చెప్పగా యశుని తండ్రి విని అర్థం చేసుకొన్నాడు. బుద్ధుని సంబోధించి ఇలా అన్నాడు. ప్రభూ! మీరు చెప్పిన సత్యం మహిమాన్వితమైనది. బుద్ధుడు పడిపోయిన దాన్ని లేపి నిలబెట్టాడు. రహస్యంగా దాగివున్నదాన్ని బయట పెట్టాడు. దారి తప్పిపోయిన వానికి త్రోవ చూపించాడు. అంధకారాన్ని బయట పెట్టాడు. దారి తప్పిపోయిన వానికి త్రోవ చూపించాడు. అంధకారాన్ని పోగొట్టి వెలుగు చూపి కళ్ళున్నవాళ్ళకు అన్నీ కనిపించేటట్లు చేశాడు. నేను బుద్ధుని శరణు కోరుతున్నాను. ఆయన సిద్ధాంతాన్ని స్వీకరిస్తున్నాను. బౌద్ధ సంఘాన్ని ఆశ్రయిస్తున్నాను. ఈనాటి నుంచి నన్ను గృహస్థ శిష్యుడిగా స్వీకరించవలసిందని భగవానుని ప్రార్థిస్తున్నాను. బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి,సంఘం శరణం గచ్ఛామి అని ప్రమాణం చేసి ఆ వర్తకుడు మొదటి గృహస్థ బౌద్ధుడయ్యాడు.

సంపన్నుడైన వర్తకుడు బుద్ధుని శరణు జొచ్చిన తర్వాత అతనికి కళ్ళు తెరుచుకున్నాయి. ప్రక్కనే భిక్షువు దుస్తులలో కూర్చుని వున్న తన కుమారుడిని గుర్తించాడు. యశా! నా బిడ్డా! ఇంటికి పద, మీ అమ్మ చావు బ్రతుకుల్లో వుంది.

నీవు వెళ్ళిపోయావనే బెంగతో మంచం పట్టింది. ఆమె ప్రాణాలు నిలబెట్టు అని వేడుకొన్నాడు.తర్వాత ఆమోదం కోసం బుద్ధుని వంక చూశాడు.

దిన ఫలాలు

శనివారం -3-2-2018

మేషం : చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

వృషభం: కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఆరోగ్య, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు. దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

మిథునం : ఆర్థిక ప్రగతి సాధిస్తారు. బాకీలు వసూలవు తాయి. పనులలో విజయం సాధిస్తారు. ఉద్యోగాలలో ముందడుగు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

కర్కాటకం : బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణబాధలు తొలగుతాయి. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

సింహం :పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం.

కన్య :ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు కొంత వరకు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

తుల :వివాహ, ఉద్యోగయత్నాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థికలాభాలు అందుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

వృశ్చికం : దూర ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

ధనుస్సు : వృత్తి, వ్యాపారాలలో ముందంజ వేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సన్మానయోగం వుంటుంది.

మకరం : కొత్త పెట్టుబడులకు అనుకూలమైన కాలం. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. సోదరులతో ఏర్పడిన విభేదా లు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

కుంభం : మిత్రుల సహకారంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

మీనం : దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. దూరప్రాంతాల నుంచి విలువైన సమాచారం.

ఆరోగ్యం



గోరువెచ్చనినీళ్లుతాగి చూడండి

నీళ్లు ఎంత ఎక్కువగా తాగితే ఆరోగ్యానికి అంత మంచిదని మనకు తెలుసు. కానీ గోరువెచ్చని నీటిని ఎక్కువగా తాగడం వల్ల కలిగే లాభాలు అంతకన్నా ఎక్కువేనట. ఇంతకీ ఆ అవేంటంటే...

- ఉదయం లేవగానే గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ పనితీరు మెరుగుపడు తుంది. అలాగే కొవ్వును కరిగించడంలోనూ దీని పాత్ర ముఖ్యమైందే. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీటిని తాగడం మంచిది.
- కడుపు నొప్పి, తలనొప్పులతో బాధపడుతున్నప్పుడు గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల వెంటనే ఉపశమనం కలుగుతుంది.
- జలుబూ, గొంతునొప్పి ఉన్నప్పుడు మాట్లాడటానికి ఇబ్బందిగా ఉంటుంది. కొన్నిసార్లు శ్వాస తీసుకోవడమూ కష్టమే. అలాంటప్పుడు గోరువెచ్చని నీరు తాగి చూడండి. ఫలితం కనిపిస్తుంది.
- మాడుకు రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే గోరువెచ్చని నీరు తాగడమే సరైన పరిష్కారం.
- ఈ గోరువెచ్చటి నీటికి కాస్త నిమ్మరసాన్ని కలిపి తాగితే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.
- నెలసరి సమయంలో పొత్తి కడుపులో వచ్చే నొప్పిని నివారించడంలోనూ గోరువెచ్చని నీళ్లు బాగా పనిచేస్తాయి.
- కాస్త వేడిగా ఉన్న నీళ్లు తాగడం వల్ల ఒంట్లో ఉష్ణోగ్రత పెరిగి చెమట ఎక్కువగా వస్తుంది. దీని ద్వారా ఎక్కువ క్రిములు బయటికి పోయే అవకాశం ఉంటుంది.
- క్రమం తప్పకుండా గోరువెచ్చని నీళ్లే తాగడం వల్ల చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అలా వృద్ధాప్యఛాయలూ త్వరగా మొదలుకావు.

చరిత్రలో ఫిబ్రవరి 3



1468 : అచ్చుయంత్రాన్ని రూపొందించిన జోహాన్స్ గుటెన్‌బర్గ్ జననం.

1923 : నిజాం విమోచన కారుడు తమ్మర గణపతి శాస్త్రి జననం.

1924 : అమెరికా 28 వ అధ్యక్షులు, నోబెల్ బహుమతి గ్రహీత ఉడ్రోవిల్సన్ మరణం.(జ. 1856)

1975 : ప్రముఖ అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త విలియం డి.కూలిడ్జ్ మరణం.

1963 : భారత రిజర్వ్ బ్యాంకు 23 వ గవర్నర్ రఘురాం రాజన్ జననం. రఘురాం గోవింద్ రాజన్ భారత రిజర్వ్ బ్యాంకు 23 వ గవర్నర్‌గా నియమితులయ్యారు. సెప్టెంబరు 5, 2013 నుండి మూడేళ్ల పాటు ఈ పదవిలో ఆయన ఉంటారు. ఈయన (3 ఫిబ్రవరి 1963లో జన్మించారు) ప్రస్తుతం చికాగో విశ్వవిద్యాలయంలో బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వద్ద ఎరిక్. గ్లీచర్ డిస్టింగ్విష్డ్ సర్వీస్ ప్రొఫెసర్ ఆఫ్ ఫైనాన్స్‌గా ఉన్నారు. ఆయన గౌరవనీయమైన ఆర్థిక సలహాదారులుగా ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ఉన్నారు (2008లో నియమించబడినారు.) ఆయన గతంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క ముఖ్య ఆర్థికవేత్తగా ఉన్నారు మరియు భారతదేశంలో ఆర్థిక సంస్కరణల మీద ఉన్న ప్రణాళికా సంఘానికి నాయకత్వం వహించారు. రాజన్ మసాచుస్సెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యొక్క ఆర్థికశాస్త్ర విభాగంలో మరియు స్లోన్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్‌ల్లో, నార్త్‌వెస్టర్న్ విశ్వవిద్యాల యం యొక్క కెలోగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ మరియు స్టాక్‌హోం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో విజిటింగ్ ప్రొఫె సరుగా ఉన్నారు. భారతీయ ఆర్థిక మంత్రిత్వశాఖ, ప్రపంచ బ్యాంకు, ఫెడరల్ రిజర్వు బోర్డు మరియు స్వీడిష్ పార్లమెంటరీ కమిషన్ కొరకు సలహాదారుడిగా పనిచేశారు. రఘురామ్ రాజన్ భోపాల్‌లో 1963 ఫిబ్రవరి 3న భోపాల్లో జన్మించారు. ఆయన తండ్రి దౌత్యవేత్త. అందు వల్ల 7వ తరగతి వరకు రాజన్ విదేశాల్లోనే చదువుకున్నారు. ఆ తర్వాత నుంచి ఢిల్లీలో చదువుకున్నారు. 1985లో ఢిల్లీ ఐఐటీ నుంచి గోల్డ్ మెడల్‌తో ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పట్టా అందుకున్నారు. అహ్మదాబాద్ ఐఐఎంలో ఎంబీఏ చేశారు. అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. బ్యాంకింగ్ రంగంపై సమర్పించిన పత్రానికి ఎంఐటీ పీహెచ్‌డీ మంజూరు చేసింది.

తిరుమల చరితామృతం

విద్యార్థులను భాగస్వాములను చేశాం

ప్రభుత్వం నియమించిన పాలకమండలి, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందన్న భరోసా అన్ని సంస్థలకు ఉండాలి. రాజకీయాలకు అతీతంగా హిందూమత సంరక్షణకు పనిచేసే అన్ని సంస్థలూ, పీఠాలూ, మఠాలు ఒక సదస్సుగా ఏర్పడి, కార్యాచరణ ప్రణాళికలు తయారుచేసి,కిందిస్థాయికి ఆదేశాలు పంపగలిగితే, జిల్లా స్థాయిలో కూడా ఆ సంస్థల ప్రతినిధులతో కార్యాచరణ సంఘాలు, ఏర్పరచగలిగి, తిరుమల తిరుపతి దేవస్థానాల ఆర్థిక సహాయంతో, ఇవి పనిచేయగలిగితే, సంఘటిత ధర్మప్రచారానికి సానుకూల ముంటుందని అనుకొన్నాం.నా సలహా మేరకు, దక్షిణ భారత పరిధిలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి పీఠాధిపతులు, మఠాధిపతులు, ఇతర హిందూ ప్రచార సంస్థల సభ్యులతో ఒక సదస్సు ఏర్పాటు చేయటానికి నిశ్చయించాం. రాజకీయ పార్టీలకు విభాగాలుగా వున్న అనుబంధ కార్యకర్తలనూ, మఠాధిపతులనూ ఆహ్వానించడం జరిగింది. అలా మొదటి ధార్మిక సదస్సుకు నాంది పలికాం. నన్ను ఈ సదస్సుకు సమన్వయకర్తగా నియమించారు.

ఈ సదస్సు జరగడానికి ముందు తి.తి.దేవస్థానంలోనే ధర్మప్రచారం విభాగంలో కొన్ని వ్యవస్థాగతమైన మార్పులకు చేయడానికి నిశ్చయించాం. హిందూమతంలో ప్రస్తుత పరిస్థితులు, మత మార్పిడులకు కారణాలు అరికట్టడానికి చేయవలసిన కార్యక్రమాలు, మన మతంలోని లొసుగులు, వాటిని సరిదిద్దటానికి తీసుకోవలిసిన చర్యలు, తి.తి.దేవస్థానాల ధర్మప్రచారం సక్రమమైన మార్గంలో నడుస్తుందా? మార్పులు అవసరమైతే, తీసుకోవాసిన చర్యలు ఇలాంటి విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి, చర్చించి, తి.తి.దేవస్థానాలకు సలహాలివ్వటానికి తర్వాత హిందూ సంస్థల ధార్మిక సదస్సులో చర్చించాల్సిన అంశలు, అక్కడ తీసుకున్న నిర్ణయాలను, తి.తి.దేవస్థానాలు అమలు చేయాలంటే, రూపొందించాల్సిన పథకాలూ, కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడానికి ఒక ధార్మిక కౌన్సిల్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించి, నా అధ్యక్షతన ఈ ఆలోచన/పరిశీలన సంఘాన్ని ఏర్పాటు చేశాం. అందులో నాతోపాటు,



శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు, అట్లూరి సుబ్బారావు, శ్రీ రవ్వా శ్రీహరి, కర్ణాటక నుండి శ్రీ పరిగి వసంతకుమారు, తమిళనాడు నుండి శ్రీ వేంకటాచలం తదితరులు సభ్యులుగా వుండేవారు. తి.తి.దేవస్థానాల, అధ్యక్షులు, కార్యనిర్వాహాధికారులు ప్రత్యేక ఆహ్వానితులు, తి.తి.దేవస్థానాల హిందూ ధర్మ ప్రచార పరిషత్తు సంచాలకులే ఈ కౌన్సిల్‌కు కార్యదర్శి.

ఇలా విషయాలు కూలంకషంగా చర్చించి, కార్యాచరణ ప్రణాళికలు తయారుచేసి, మొదట ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టడానికి నిర్ణయం చేసి, ప్రతి జిల్లాలో ధర్మప్రచారానికి జిల్లా సమితులను నియమించి, జిల్లాలోని అన్ని ధార్మిక సంస్థలూ ఈ సమితిలో అనుబంధంగా వుండేట్లు నిర్ణయం చేసి,తర్వాత మండలి స్థాయిలో కమిటీలు, గ్రామస్థాయిలో ఎన్నింటికి అవకాశం వుంటే అన్ని భజన మండళ్లు లేదా ఇతర ధార్మిక సంస్థల ఏర్పాటుకు దోహదం చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాం. ఆ ప్రణాళిక ఎలా పనిచేస్తుందో చూడటా నికి విశాఖ పట్నం భాగవతుల ట్రస్టీ శ్రీ పరమేశ్వరరావుగారి ద్వారా 100 గ్రామాలలో, పైలట్ ప్రాజెక్టు నడిపి, భజన మండళ్ళు, విద్యార్థినీ విద్యార్థులకు, ధార్మిక కార్యక్రమాలు మండల స్థాయి, పోటీలు జిల్లా స్థాయి పోటీలు, రాష్ట్రస్థాయి పోటీలు జరపాలని ప్రతిపాదించాం. ఈ పోటీలలో విజేతులుగా వచ్చిన వారికి, వారి వారిజిల్లాలలోని పెద్ద దేవాలయాల కార్యక్రమాల్లోనూ కొందరికి తిరుమల తిరుపతి దేవస్థానాలు, అఖండ నామ సంకీర్తన, మెట్లోత్సవాల, బ్రహ్మోత్సవాల లోనూ పాలు పంచుకునే అవకాశం ఇచ్చి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ సంబంధ అనుబం ధాలు వుండే వ్యవస్థకు నాంది పలికాం. ఈ విషయాన్ని కూలంకషంగా మొదటి మఠాధిపతుల, పీఠాధిపతుల, ధార్మిక సంస్థల హిందూ ధర్మ ప్రచార సదస్సులో చర్చించి తీర్మానాలు చేయించాం.

ఈ మొదటి సదస్సులో దాదాపు 60 మంది సభ్యులు పాల్గొనటం జరిగింది. అందులో విశిష్టాద్వైతానికి చెందిన శ్రీశ్రీమన్నారాయణ చినజియ్యరు, అహోబలం మఠాధిపతి, వానమామలై మఠాధిపతులలో సహా 14 మంది జియ్యర్లు, జియ్యంగార్లు, అద్వైతానికి సంబంధించిన కంచి శ్రీజయేంద్ర సరస్వతి, పుష్పగిరి, కొర్తాలం,ఏర్పేడు ఆశ్రయం శుకబ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతులతో సహా దాదాపు 18 మంది పీఠాధిపతులు, ద్వైతానికి సంబంధించి, పెజావరు పీఠాధిపతి శ్రీ విశ్వేశతీర్థ స్వామీజీ, పలిమారు, అదమారు, బందారు కరీ, శ్రీమంత్రాలయ రాఘవేంద్రస్వామి పీఠాధిపతులతో సహా దాదాపు 10 మంది పీఠాల ప్రతినిధులుగా హాజరయ్యారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శనివారం 3-2-2018

అనధికార ఇసుక ర్యాంపులపై ఫిర్యాదు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: మండలంలో జరుగుతున్న అనధికార ఇసుక అక్రమ రవాణాపై ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో అనధికారిక ఇసుక అక్రమ తవ్వకాలు ర్యాంపు కొనసాగుతుందన్నారు. దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న సర్పంచ్, గ్రామస్థులపై కూడా అక్రమార్కులు దాడికి దిగుతున్నారన్నారు. దీనిపై ఆర్డీవో, తహసీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. అధికారులు తక్షణమే అక్రమ ఇసుక ర్యాంపులపై చర్యలు తీసుకోకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరించారు.

ఏపీని మోసం చేసిన మోదీ ప్రభుత్వం తక్షణం గద్దె దిగాలి

కార్మికసంఘాల నాయకులు



ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న కార్మికసంఘాల నాయకులు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: ఆకలితో అలమటిస్తున్న కార్మికులకు 18వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తుంటే ఏసీ భవంతుల్లో కూర్చునే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, గవర్నర్ల జీతాలను పెంచడం మోదీ ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమని కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం ఉదయం దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ కార్మికసంఘాలు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమాల్లో భాగంగా ఇక్కడ ఆర్డీవో కార్యాలయం ముందు కార్మికసంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వైఎన్ భద్రం మాట్లాడుతూ రైతులకు, కార్మికులకు, విద్యకు జెట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనీసం ప్రాధాన్యతనివ్వకపోవడం కేంద్ర ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. కార్మికుల పొట్టకొట్టే బడ్జెట్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. విశాఖ రైల్వేకు ప్రత్యేక జోన్ ఇస్తామని గత ఎన్నికల ముందు నమ్మించి కనీసం రైల్వేజోన్ విషయం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేస్తున్న మోదీ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక రైతు వర్గాలకు కనీసం సదుపాయాలు కల్పించడంలో విఫలం చెందాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ, జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నిమ్మకాయల నర్సింహమూర్తి, పెంటకోట సత్యనారాయణ, కోరుబిల్లి శంకరరావు, మళ్ల సూర్యనారాయణ, ఆటో యూనియన్, కార్మికసంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చెయ్యి


మాట్లాడుతున్న జాజుల రమేష్

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈ సారి కూడా రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించి రాష్ట్ర ప్రజలకు చెవిలో పువ్వు పెట్టిందని వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను, విభజన హామీలను, ప్రత్యేక రైల్వేజోన్, పోలవరానికి ఇవ్వాల్సిన నిధులు, రెవెన్యూ లోటు బడ్జెట్‌ను, అమరావతికి ఏటా ఇచ్చే 500 కోట్ల రూపాయలు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇలా చాలా వాటికి నిధులను గట్టిగా అడిగి తెచ్చుకోలేని పరిస్థితి నెలకొందని ఇవన్నీ అడిగితే ఎక్కడ ఓటుకు నోటు కేసు బయటపడుతుందోనన్న భయంతో ఉన్నారన్నారు. ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని ఢిల్లీ పెద్దలు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు.

గ్రామీణ వయో వృద్ధుల ప్రజా సంక్షేమ సంఘం.....

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జెట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వయో వృద్ధులకు ఎటువంటి రాయితీ ప్రకటించకపోవడం అన్యాయమని గ్రామీణ వయో వృద్ధుల ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాండ్రేగుల అప్పా రావు (కెప్టెన్) అన్నారు. బడుగు బలహీనవర్గాలకు, సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెట్ వలన ఒరిగిందేమి లేదన్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను ప్రజాప్రతినిధులు ఎంతో మంది 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు పాలన చేసినప్పటికీ సీనియర్ సిటిజన్స్ పట్ల పాటుపడక పోవడం దారుణమన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీ...

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వా నికి మొండి చేయి చూపించిందని ఆమ్ ఆద్మీపార్టీ అనకాపల్లి కన్వీనర్ కొణతాల హరి నాథ్‌బాబు అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రత్యేక హోదా అడగ కుండా ప్రత్యేక ప్యాకేజీ అడిగినపుడే కేంద్ర ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ వారి యొక్క పనితీరును గమనిస్తుందన్నారను. రాష్ట్రం విడిపోయినపుడు ప్రత్యేక హోదా కోరుకుంటారు కాని తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని కోరుకున్నారని ఆయన ఆరోపించారు.

మార్టూరులో ఐఎస్ఎల్ సర్వే

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని మార్టూరు గ్రామంలో గురువారం ఐఎస్ఎల్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ప్రత్యేక అధికారి శివప్రసాద్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకట రమణ, ఇతర అధికారులు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోని కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను నిలుపుదల చేస్తామన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అసంపూర్తిగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి చేయాలన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు మరుగుదొడ్ల నిర్మాణాలకు గడువు ఉందన్నారు. ఈలోపే లబ్ధిదారులందరూ నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి.సంతోషి, ఈవోపీఆర్డీ అప్పలరాజు, సర్పంచ్ కరణం కృష్ణ, ఎంపీటీసీ సలాది చంద్రావతి, మాజీ ఎంపీటీసీ పొల్నాటి అప్పారావు, అంగన్వాడీ కార్యకర్తలు శ్యామల, కె.శివగంగ, ఎం.ఆదిలక్ష్మి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సర్వేలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అంకితభావం ప్రసాదరావు సొంతం


భాస్కరరావు దంపతులను సత్కరిస్తున్న కొణతాల జగన్

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: విశాఖ డెయిరీలో సుదీర్ఘకాలంపాటు ఎలక్ట్రికల్ గ్రేడు-1 అధికారిగా పనిచేసి అందరి మన్ననలను బొడ్డేడ భాస్కరరావు పొందారని మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్నాథరావునాయుడు (జగన్), మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావులు అన్నారు. రింగురోడ్డు జంక్షన్‌లో గల మళ్ల బ్రదర్స్ ఫంక్షన్ హాల్‌లో భాస్కరరావు అభిమానులు ఏర్పాటు చేసిన అభినందన సభకు వీరు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, సినీ నిర్మాత పీలా తిలక్, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల నూకునాయుడు, సత్యనారాయణమూర్తి స్వామి, సూర్యనారాయణ మూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ ధనాల విష్ణు చౌదరి, కొణతాల వెంకటరావు, విశాఖ డెయిరీ ఫోర్‌మెన్ మళ్ల సన్యాసినాయుడు, అదపురెడ్డి గోవింద్, ఏటీఎం గౌరీశంకర్, కొణతాల పూర్ణ, కొణతాల ప్రసాద్, మళ్ల సూరిబాబు, డీవీ కృష్ణారావు, పీలా రాముడు, కొణతాల రమణబాబు, మళ్ల సంతోష్, ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కేవీఎస్‌వీ సత్యనారాయణ, పెద్దసంఖ్యలో భాస్కరరావు అభిమానులు పాల్గొన్నారు.

సుందర నగరంగా విశాఖ: ఎమ్మెల్యే గణబాబు



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత మనందరిపై ఉందని అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి విశాఖ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. జీవీఎంసీ నిధుల నుండి కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు మినీ కాంపాక్టర్, బాచ్ క్యాట్‌లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశంలో పారిశుద్ధ్యం శుభ్రపరచ్చడంలో విశాఖకు మంచి ఉందన్నారు. ఇంతవరకు కష్టతరంగా కార్మికులకు ఉండేదని ఇప్పుడు టెక్నాలజీతో ఉన్న బాచ్‌క్యాట్ యంత్రం వలన చిన్న చిన్న సందుల్లో కాలువలను కూడా శుభ్రం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ కోట్లాది రూపాయిలతో వాహనాలను కొనుగోలు చేసి విశాఖను సుందరంగా తీర్చిదిద్దతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంహెచ్ఓ జ్యోతి, సూపర్‌వైజర్ శ్యామ్ ఎస్సై వెంకటస్వామి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

నీటి తీరువా బకాయిలు వసూలు చేయండి


మాట్లాడుతున్న తహశీల్దార్ రామారావు

మాడుగుల, న్యూస్‌లీడర్: గ్రామాలలో రైతులను కలిసి నీటి తీరువా బకాయిలను వెంటనే చెల్లించే విధంగా వీఆర్వోలు పనిచేయాలని తహశీల్దార్ లోకవరపు రామారావు వీఆర్వోలకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు నీటి తీరువా వసూలు కోటి రూపాయల వరకు బకాయిలున్నాయని ఆయన తెలిపారు. రైతులకు పాస్ పుస్తకాలు ఆన్‌లైన్ చేసేటప్పుడు వారి దగ్గర నుంచి ఐదు వందల రూపాయలు వసూలు చేసి నీటి తీరువా బకాయిలు జమ చేయాలని చెప్పారు. రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమం ఆరవ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని, ముందుగా శంకరం, సాగరం గ్రామాలలో నిర్వహించి అనంతరం ఎం.కోటపాడు, లక్ష్మీపురం గ్రామాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. జంపెన, వీజేపురం గ్రామాలలో సర్వే నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించి నాలుగు టీంలు ఏర్పాటు చేశామని, ఒక టీంలో ఒక సర్వేయర్, ముగ్గురు వీఆర్వోలు, ఇద్దరు తలయారీలతో బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వెంకట అప్పారావు, నానిబాబు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

ఏపీపై కేంద్రం చిన్నచూపు

మాజీ మంత్రి కొణతాల


కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న మాజీ మంత్రి కొణతాల

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: విభజన అనంతరం ఆంధ్ర రాష్ట్రం విషయంలో కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, దానికి నిదర్శనమే ఈ బడ్జెట్ అని ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. ఢిల్లీలో గురువారం జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొని మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం చేతులెత్తేయడం హర్షించదగ్గ విషయం కాదన్నారు. విశాఖ రైల్వేజోన్‌పై ఎటువంటి అభిప్రాయాలను వ్యక్తపరచకపోవడం రాష్ట్రాన్ని చిన్నచూపు చూడటమేనన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి రాష్ట్రానికి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు నారాయణ, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

5న బ్రాహ్మణ వివాహ పరిచయవేదిక



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ ఐక్యవేదిక చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రస్ట్ ఫౌండర్ వంగూరి గణేశ్వరరావు మాట్లాడుతూ వివిఆర్ మ్యాట్రిమోనియల్ ఆధ్వర్యంలో ఆదివారం 1 గంట నుంచి 5 గంటల వరకు వరహా సింహాచలం, లక్ష్మి నరసింహ కళ్యాణమండపములో బ్రాహ్మణ వధువరుల వివాహ సమాచార పరిచయవేదిక ఏర్పాటు చేయశామని తెలిపారు. ఈ పరిచయవేదికలో వధువరుల తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలను శనివారం గోపాలపట్నం రామాలయం వద్ద ట్రస్ట్ కార్యాలయంలో నమోదు చేసుకోగలరని తెలియజేశారు. వివరాలకు 8121776884, 9010344518 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్గనైజర్ వంగూరి మల్లిక, నందూరి మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీనే గెలిపించాలి

కార్మికులను, ప్లాంట్‌ను పట్టించుకోని వ్యక్తులకు అవకాశం ఇవ్వకండి ఐఎన్‌టీయూసీ వెంకటరావు


సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్య రామయ్య

అనకాపల్లి, న్యూస్‌లీడర్: విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ప్యానెల్‌ను గెలిపించాలని ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గంధతం వెంకటరావు కోరారు. ఈ మేరకు ఉక్కునగరంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌లో పనిచేసే కార్మికులకు ఐఎన్‌టీయూసీ తోనే న్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా గతంలో ఎంపీగా పనిచేసిన ప్రస్తుత ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి అప్పట్లో స్టీల్ ప్లాంట్ కష్టాలు, ఇబ్బందులు ఉన్నప్పుడు అన్ని యూనియన్ల నాయకులు, కార్మికులు కలిసి ప్లాంట్‌కు, తమకు తగిన న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. అయితే అప్పట్లో ఆ వ్యక్తి మీరంతా ప్లాంట్‌లో సక్రమంగా పనిచేయడంలేదని, ధర్నాలు, మీటింగ్‌లు తప్ప మీకేం చేతకాదని అందరినీ చులకనగాచేసి మాట్లాడారన్నారు. అయితే అదే వ్యక్తి ప్రస్తుతం తన కులానికి చెందిన వ్యక్తి ఒక యూనియన్ నుంచి పోటీ చేస్తుంటే ఆయనకు మద్దతు ఇవ్వడం, గెలిపించాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని ప్లాంట్ కార్మికులు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. దీనిని కార్మికులంతా గుర్తుచేసుకోవాలని కోరారు. ఐఎన్‌టీయూసీ అనకాపల్లి కన్వీనర్ విల్లూరి మహాలక్ష్మినాయుడు మాట్లాడుతూ ఏ సమస్యను పరిష్కరించాలన్నా అది ఒక్క కేవలం ఐఎన్‌టీయూసీకే చెందుతుందన్నారు. ఈ సమావేశంలో బి.రామారావు, ఆళ్ల కోటేశ్వరరావు, ఎన్.అప్పారావు, పి.సుదర్శన్, సీహెచ్ వరహాలబాబు, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంఘ ఎన్నిక

అధ్యక్షుడిగా కూన కృష్ణ రావు



ఎస్‌ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జివిఎంసి 40 వరిది ఆంధ్రకేశరి నగర్ సమాజిక భవనంలో ఎ .ఐ .టి.యు .సి అనుబంధ సంస్థ రామాంజనేయ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఎన్నికలు నిర్వహించారు.

ఎన్నికల్లో బాగంగా కార్మికులు సంఘం అధ్యక్షుడిగా కూన కృష్ణ రావు , కార్యదర్శిగా కాళ్ళ ఆది బాబు, కోశాధికారి శిరపు లక్ష్మణ రెడ్డిలను ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల గురించి నిరంతరం పోరాడుతామని ఎంపికైన సంఘ సభ్యులు తెలిపారు. ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గున్నారు.

కేన్సర్ బాధితుడ్ని ఆదుకోవాలి


కేన్సర్ భాధితుడ్ని పరామర్శిస్తున్న తెదెపా నేతలు

గాజువాక, న్యూస్ లీడర్: కేన్సర్ మహమ్మారి వ్యాధికి గురైన వ్యక్తిని దాతలు ఆదుకోవాలని తెలియ జేస్తూ 66వ వార్డులో జిల్లా తెదెపా అర్బన్ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఊటి శ్రీను ఆధ్వర్యంలో బాధితుడ్ని కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ వార్డులో గత రాంనగర్ ప్రాంతంలో టైలర్ వృత్తిని చేసుకొంటూ జీవనం సాగిస్తున్న జగన్నాథం అనే వ్యక్తి కొంత కాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడని తెలిపారు. ఆ కుటుంభానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించేందుకు తాము స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు. దాతలు కూడా తోచిన సహాయం అందించాలని దాతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు రాజేష్, తదితరులు పాల్గోన్నారు.

స్టూడెంట్ అచీవ్‌మెంట్ లర్నింగ్ సర్వే



ఎస్ఏడీ, న్యూస్‌లీడర్: విద్యార్థుల్లో అభ్యాసణ సామర్థ్యం శాతం తెలుసుకునేందుకు రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మర్రిపాలెం వద్ద నున్న ప్రతిభ స్కూల్లో విద్యార్థులకు స్టూడెంట్ అచీవ్మెంట్ లేర్నింగ్ సర్వే నిర్వహించారు. ఈమేరకు 4 ,6 ,9 తరగతుల్లో విద్యార్థులకు అందుకు సంబంధించి " స్లాష్ "పరీక్ష నిర్వహించారు .పరీక్షల్లో బాగంగా తెలుగు, ఇంగ్లీష్, గణిత శాస్త్రంలో విద్యార్థుల్లో విద్య సామర్థ్యం తెలుసుకునెందుకు "స్లాష్" పరీక్ష పరిక్ష నిర్వహిస్తునట్లు డైరెక్టర్ ఆఫ్ ఇన్స్ స్పెక్టరు సువర్ణ తెలిపారు. విద్యార్థుల సామర్థ్యం బట్టి టెస్ట్ పుస్తకాల్లో మార్పులు చేసే విదంగా విద్యాశాఖకు సిఫారీస్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రతిభ స్కూల్ డైరెక్టర్ డి.వి.శ్రీనివాష్, ప్రిన్స్ పాల్ అజయ్, ఉపాద్యాయులు ఎం శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రతి ఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

కంచరాన కిరణ్ కుమార్ ..



ఎస్ఏడీ, న్యూస్‌లీడర్: ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తిస్తూ మానవ కులపై అవగాహన కలిగి ఉండాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ కంచరానా కిరణ్ కుమార్ అన్నారు. ఆయన ఓ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల చట్టం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఐక్యరాజసమితి మానవ హక్కుల ప్రకటన చేసిన తరువాత స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మ గౌరవంతో పాటు అనేక రకాల హక్కులను ప్రపంచ రాజ్యాంగాలు గుర్తించని ఈ సందర్భంగా తెలిపారు. ఈ హక్కుల ద్వారా మానవ జీవితంలో విపక్షాలు హింస లేని ఒక నూతన శకం ప్రారంభమైందన్నారు .ప్రతి మనిషికి మనిషిగా జీవించే హక్కును భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించారని ప్రతి ఒక్కరూ హక్కులు తద్దినం చేసుకోవాలని ఆయన తెలిపారు . కుల మత ల కు అతీతంగా అందరూ సమానంగా బతకాలన్నారు ఎస్సీ ,ఎస్టీ ,బిసి మైనార్టీలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు అందజేసిన ఘనత అంబేద్కర్ ది అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు మానవహక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు .ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘ సేవకులు కంచరాన చిన్న రాజారావు మరి విద్యార్థిని ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

ఉక్కు ఎన్నికల్లో పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే పల్లా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

గాజువాక, న్యూస్ లీడర్: విశాఖ ఉక్కు గుర్తింపు ఎన్నికల్లో టిఎన్‌టియూసి సొంతంగా పోటీ చెయ్యాలని తెదెపా పార్టీ రాష్ట్ర, జిల్లా శాఖలు సూచనల మేరకు టిఎన్‌టియూసి ఒంటరిగా పోటీకి దిగిందని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉక్కు ప్రధాన గేటు వద్ద ఉక్కు గుర్తింపు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఉక్కు గుర్తింపు ఎన్నికల్లో సమైఖ్య కుటమిగా ఇంటక్‌కు మద్దతు తెలపడం జరిగిందని అది పార్టీ ఆదేశమని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చెయ్యాలని తీర్మాణం చెసినట్లు ఆయన తెలిపారు. టిఎన్‌టియూసి పేరుచెప్పుకొంటూ వేరే పార్టీలకు సంఘీభావం తెలుపుతున్న వారి వివరాలు జిల్లా, రాష్ట్ర పార్టీకి ఫిర్యాదు ద్వారా తెలియ జేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరునున్నట్లు ఆయన తెలిపారు. ప్రదానంగా ఉక్కులో తెదెపా అనుభందంగా ఉన్న సంఘం టిఎన్‌టియూసి అని అది ఎవరి సొంతం కాదని, కేవలం తెదెపా పార్టీ సొంతమని తెలిపారు. ఈ నెల 5 న జరగనున్న ఉక్కు గుర్తిపు ఎన్నికల్లో టిఎన్‌టియూసి అభ్యర్థులకు గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విళ్ళా రాంమోహన్ కుమార్, ఉగ్రం, కోన చినఅప్పారావు, సర్వసిద్ధి అనంతలక్ష్మి, దొడ్డిరమణ, పులి రమణారెడ్డి, తదితర కార్మిక నాయకులతో పాటుగా తెదెపా నాయకులు పాల్గోన్నారు.

ఏది అసలు... ఏది నకిలీ...
ఉక్కు టీఎన్‌టీయూసీలో కొత్త ముసలం

గాజువాక, న్యూస్ లీడర్: ఈ నెల 5వ తేదీన జరగనున్న ఉక్కు గుర్తింపు ఎన్నికలకు ఉక్కులో ఉన్న 23 కార్మిక సంఘాలు వారి వారి భవితవ్యాన్ని పరిక్షించుకొనేందుకు ఎన్నికలో రంగంలో దిగాయి. ఎవరికివారు ప్రచారల్లో దూసుకుపోతున్న తరుణంలో ఉక్కు టిఎన్‌టియూసి కార్మికుల్లో మాత్రం ఒక ప్రక్క ఆందోళన మరోప్రక్క నిరుత్సహం పట్టి పీడిస్తుంది. ఒకప్రక్క ఉక్కుటిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు తన అనుచరులతో సిఐటియూని భలపరుస్తున్నారు. మరో ప్రక్క స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ఉక్కు ఎన్నికల్లో టిఎన్‌టియూసి ఒంటరిగా పోటీ చేస్తుందని ఉక్కు ప్రదాన గేటు వద్ద తెదెపా నాయకులు, కార్మిక నాయకులతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అసలు టిఎన్‌టియూసి ఏవైపున ఉందని ఒకరికి ఒకరు చర్చించుకొంటున్నారు. ఇలా ఉండగా గురువారం లేళ్ళ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆల్గోన్న ఎమెల్సీ యం వివిఎస్ మూర్తి కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. జరుగుతున్నవి ఉక్కు గుర్తింపు ఎన్నికలని పార్టీకి పెద్దగా సంభందం లేని వ్యవహారమని ఉక్కులో ఎవరికి ఎవరు మద్దతు ఇవ్వాలనేది కార్మిక నాయకుల ఇష్టమని రాజకీయనేతల జోఖ్యం ఉండకూడని తెలిపారు. ఇదే సమావేశంలో సిఐటియూ నాయకులు ఎన్నికల బరిలో ఉన్న ఎన్‌రామారావుకు సంఘీ భావం ప్రకటిస్తూ బొడ్డు పైడిరాజు ఉన్న సంఘమే అసలైన టిఎన్‌టియూసి అని కుండబద్దలు కొట్టి మరీ చెప్పడంతో ఒక ప్రక్క కార్మిక నాయకుల్లో ఉన్న ప్రతిష్టంభన తొలగిపోయిందని అనుకునే సమయంలోనే స్థానిక శాసన సభ్యులు శుక్రవారం ఉదయం ప్రచారంలో పాల్గోని ఎవరైనా పార్టీ ఆదేశాలను దిక్కరిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలపడం కార్మిక నాయకుల్లో మరింత ఆందోళన మొదలైంది. ఉక్కు గుర్తింపు ఎన్నికల్లో ఎవరు గెలుపు ఎవరు ఓటమి చెందుతారో తెలియదుకాని ఉక్కు గుర్తింపు ఎన్నికలు తెదెపాలో చిచ్చు రేపాయని వివిధ కార్మిక నాయకులు వాపోతున్నారు. రానున్న రోజుల్లో అసలు టిఎన్‌టియూసి ఎవరివైపు ఉందో తెలియాలంటే ఎన్నికల ఫలితాలు వస్తే తప్ప ఎవరికీ తెలియని సమస్యగా ఉండనుంది..!

నిరాశ్రయులకు చేయూత..



ఎస్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 41 వార్డ్ 104 ఏరియా ప్రాంతములో ఉన్న వృద్ధులకు అన్నదానం కార్యక్రమం జరిగింది . ఈ ప్రాంతంలో ఉన్న వీర వృద్ధాశ్రమములో సుమారు 100 మందికి పైగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమము ఎయిర్పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ లో క్రైం విభాగములో విధులు నిర్వహిస్తున్న గంధ్రెడ్డి .సత్యనారాయణ (కానిస్టేబుల్)తనకు వచ్చిన వేతనంలో కొంత భాగం ప్రతి నెల పేదలకు వెచ్చిస్తూ ఉంటానని ఈ సందర్భాముగా అన్నదానం చేసిన ఆయన పేర్కొన్నారు .తిండి గుడ్డ నీడా లేనటువంటి వయోవృద్ధులకు ఆదరించడం నాకెంతో సంతృప్తి కరం అన్నారు .నా చిన్ననాటి ఎన్నో కష్టాలు పడ్డానని అటువంటి అటువంటి బాధలు ఎవరూ పడకూడదని నా తపనతో ఈ సేవ చేస్తున్న తెలిపారు. మనకున్న దానిలో కొంత భాగము ఇతరులకు పెట్టడంలో సేవా ఎంతో సంతృప్తికరంగా ఉంటుందన్నారు.

గత ఐదేళ్ల నుండి పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసానని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో పేద బడుగు బలహీన వర్గాలకు, వృద్ధులకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రములో టీడీపీ నాయకులు పెంటకోట అజయబాబు, టాస్ అధ్యక్షుడు హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి ఆదాయం రూ. 1.61 వేలు



కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : స్థానిక కొత్తమ్మతల్లి ఆలయం ప్రాంగణంలో గల 4 ధర్మ హుండీల ద్వారా 39 రోజులుకు గాను రూ. 1,61,297 ఆదాయం వచ్చినట్లు ఆలయ మేనేజర్ వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం రావివలస దేవాదాయశాఖ మెనేజర్ జి. గురునాధరావు సమక్షంలో జరగగా, ఆలయ దర్మకర్తలు, వార్డు మెంబర్ మజ్జి క్రిష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తరాంధ్ర సమస్యల పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ని కలసి వినతి పత్రం సమర్పించి ఈ సమస్యల పై పోరాడాలని కోరిన ఉత్తరాంధ్ర చర్చా వేదిక సభ్యులు

బాలల సంక్షేమం పట్టని కేంద్రం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బాలల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఊర్తిగా పెదవి విరిచేదిగా ఉందని ఏపీ చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొందు శీతారం అన్నారు. జాతీయ పౌష్టికాహారం మిషన్‌కు వందశాతం పెంపుదల మినహాయించి బాలల సంక్షేమంపై గాడిన పెట్టేవిగా తాము భావిస్తున్నామని, భారత దేశంలో అన్ని జిల్లాలకు చెందిన మాత శిశు సంక్షేమానికి మూడు వేల కోట్లు కేటాయించడం ఏ మూలకు వస్తుందో అర్థం కావడం లేదన్నారు. అంటే ఇది 11.8 శాతం పెంపుదలగా చూపిస్తున్నారని, గత సం॥ కంటే ఈ సంవత్సరం పెరిగిన బాలలు ఎంత మంది అన్న విషయం మరిచారన్నారు. ఇక పిల్లలు ఆరోగ్యానికి 1.33 శాతం అభివృద్ధికి 0.82 శాతం, విద్యకు 2.25 శాతం కౌమార దశ పిల్లల సంక్షేమానికి ఐదు వందలు, బాలల రక్షణకు 775 కోట్లు కేటియించడం బాలల సంక్షేమాన్ని, దేశ వ్యాప్తంగా పెరుగుతున్న వివిధ రకాల బాలల దాడులు, బాలల హక్కులు, రక్షణలో సీతకన్ను బడ్జెట్‌లా ఉందని, మరింత బడ్జెట్‌ను పెంచేలా పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు కృషి చేసి ఉంటే బాగుండేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఇగ్నో అడ్మిషన్లకు గడువు పెంపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జనవరి 2018 సెషన్ లో తమ కోర్సులలో చేరడానికి గడువు పెంచిందని ఎస్ రాజరావు అన్నారు. 2018 ఫిబ్రవరి 15 వ తారీఖు వరకు ఆన్లైన్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చని. ఇందుకోసం ఎటువంటి ఆలస్య రుసుము చెల్లించనక్కరలేదు. విద్యార్థులకి ఇదివరకే ప్రకటించిన ఫీజు రాయితీ పథకం కూడా కొనసాగుతుందని, ఇగ్నో కోర్సులలో ఫీజు రాయితీ పొందాలనుకునే / అభ్యర్థులు విశాఖపట్నంలోని ప్రాంతీయ కేంద్రం లో గానీ వివిధ పట్టణాలలో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రాలలోగానీ అప్లికేషన్ స్వయంగా అందజేయవచ్చని ఆయన తెలిపారు. అడ్మిషన్ ఫారం ఇగ్నో వెబ్సైటు నుండి ఉచితంగా డౌన్లోడ్ చేసుకుని, పూర్తిగా నింపి, అవసరమైన విద్యారతల పత్రాలతో పాటు కుల ధృవీకరణ పత్రాలను కూడా జతపరిచి అందజేయాలి. ఆఫ్ లైన్ ద్వారా అనగా స్వయంగా వచ్చి అప్లికేషన్ అందజేయాలనుకునేవారు ఎటువంటి ఫీజును చెల్లించాల్సిన అవసరం లేదని, ఇప్పటికే కొనసాగుతున్న ఆన్ లైన్ విధానం ద్వారా అప్లికేషన్ సబ్మిట్ చేసేవారు పూర్తి ఫీజును ఆన్ లైన్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీరికి అడ్మిషన్ పూర్తయిన తరువాత ఇగ్నో ద్వారా ఫీజు వాపసు చేయబడుతుందని, అన్ని రకాల అడ్మిషన్లకు చివరి తేది 15 ఫిబ్రవరి 2018 అని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ఇగ్నో అప్లికేషన్లు పంపడానికి సదుపాయాలు లేని గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులు మీ సేవ కేంద్రాలు/కామన్ సర్వీసు సెంటర్లు ద్వారా అడ్మిషన్లను పొందవచ్చునని, అడ్మిషన్లకు అవసరమైన పత్రాలను, ఫోటోలను స్కాన్ చేయడం, వాటిని అప్ లోడ్ చేయడం, ఆయా కేంద్రాల అకౌంట్ ద్వారా ఫీజులు చెల్లించడం వంటి సహకారాన్ని ఈ సెంటర్ల ద్వారా పొందవచ్చని, దీనికోసం నామ మాత్రపు ఫీజును వసూలు చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం: ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని లేదా ఇగ్నో అధ్యయన కేంద్రాలను సంప్రదించగలరు. ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని ఫోన్: 0891-2511200/300/400 & మొబైల్ : 84 990 844 28 నెంబర్లలో సంప్రదించగలరు.

7నుంచి స్కౌట్స్ గైడ్స్ సమావేశాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఈ నెల 7వ తేదీ నుంచి భారత స్కౌట్స్ & గైడ్స్ కౌన్సిల్ సమావేశాలు అమరావతిలో జరగనున్నాయని రాష్ట్ర ఉపాధ్యక్షులు నరవ ప్రకాశరావు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా జరుగుతున్న ఈ సమావేశానికి 13జిల్లాల ప్రతినిధులు హాజరవుతారన్నారు. రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్, స్కౌట్స్ చీఫ్ కమిషనర్ అయిన కె. సంధ్యారాణి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించినిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

విశాఖకు కేంద్రం మొండి చెయ్యి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఈ సారి బడ్జెట్‌లో కూడా విశాఖకు రైల్వే జోన్, ఉత్త రాంధ్రకు ప్రత్యేక ప్యాకేజి ప్రకటించకుండా కేంద్రం మరోసారి అన్యాయం చేసిందని సీపీఎం నగర కార్యదర్శి బి.గంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. విభజన చట్టం లోని ప్రత్యేక ప్యాకేజి అంశాన్ని ప్రస్తా వించని మోదీ ప్రభుత్వం గుజరాత్‌లోని వడోధరలో రైల్వే విశ్వ విద్యాలయం కేటాయించి పక్షపాతాన్ని చాటుకుందన్నారు. పెట్రోల్,డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకుండా తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మికులకు కనీస వేతం 18వేల రూపాయల ఊసెత్తకుండా పార్లమెంట్ సభ్యులకు ప్రతి అయిదేళ్లకొకసారి జీతాలు పెంచడం తగదన్నారు.

కార్పొరేట్ కాలేజీల ఆగడాలు అరికట్టాలి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: పరీక్ష సమయాల్లో ఫీజు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాల ఆగడాలను అరికట్టాలని ఎబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కె.లోహిత్ డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక పోతే వారి చేష్టలు మరింత ఎక్కువైపోతాయన్నారు. విశాఖలో విద్యార్థిని ఆత్మహత్య నేపథ్యం లో చైతన్య కాలేజి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్‌ఐఓను కోరారు. ఈ కార్యక్రమంలో వై.సాయి, బద్రి, భువన్, నరేంద్ర,హరి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ఊసేలేదు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 2018-19 సంత్సరానికి రూ.21.54లక్షల కోట్లతో బడ్జెట్‌ను ఆర్థికశాఖా మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌లో వూకదంపుడు ప్రసంగమే తప్ప ఆంధ్రప్రదేశ్ ఊసే లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ నరసింగరావు అన్నారు. ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగాను, ప్రజలకు వ్యతిరేకంగాను వుందని, కార్పొరేట్లకు పన్నులు రాయితీలు పెంచారు. గతంలో 50 కోట్లు టర్నవర్ పరిమితిని ఇప్పుడు 250కోట్లు వరకు పెంచి పన్ను తగ్గించారని, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం ఏ ఒక్క హామీని పూర్తిగా ఇందులో అమలుపర్చలేదని, ప్రత్యేక రైల్వే జోన్ గురించి ఒక్క మాట కూడ మాట్లాడకపోవడంతో ఉత్తరాంధ్ర ప్రజల ఆశలపై నీళ్ళు జల్లిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రస్తావనలేదు. గిరిజన యూనివర్సిటీకి సరిపడా నిధులు ప్రకటించలేదన్నారు. వెనుక బడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు కేటాయింపులు లేవన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను ఈ బడ్జెట్ పూర్తిగా నిరుత్సాహ పరిచింది. రాష్ట్ర విభజన చట్టంలో 6నెలలలో ఆంధ్ర రాష్ట్రంలో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బిజెపి విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఇస్తామని పదేపదే ప్రకటించారని అన్నారు. ఈ బడ్జెట్‌లోనైనా ప్రకటిస్తారని ప్రజలు ఎదురుచూసినా విశాఖకు మొండి చెయ్యి చూపారని, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించకపోవటం దుర్మార్గమన్నారు. విశాఖ మెట్రో రైలుకు ఈ బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించపోవడం దాలా దారుణమని, జిఎస్టీ స్లాబ్‌లో పన్నులు తగ్గిస్తారని చూసిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. ఎంతో ఆశగా చూసిన మధ్యతరగతి ప్రజలు ఈ బడ్జెట్‌లో అధాయ పన్ను పరిమితి పెంచుతారని భావించినా తగిన విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించలేదని, ఆరోగ్య భీమా రూ.330లకే 5లక్షలు ప్రకటించినా అది కార్పొరేట్ ఆసుపత్రులకే ఉపయోగపడుతుందని గత అనుభవమే చెబుతుతందని ఆవేదన వ్యక్తం చేశారు.

మైనారిటీ నిరుద్యోగ
యువతకు వృత్తివిద్యా శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గ ఆర్థిక సంస్థ (A.P. State Christians Minorities Finance Corporation) మైనారిటీ నిరుద్యోగులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుటకు పూనుకొనుట జరిగింది. ఈ సంస్థ ద్వారా మైనారిటీ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు మెరుగు పర్చుకొనడమే కాకుండా వారి యొక్క ఆర్థిక వికాసానికి తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లాలోని అరత కల్గిన మైనారిటీ యువత (అనగా కేవలం ముస్లిములు, బౌద్ధులు, సిక్కులు, పార్సీకులు, జైనులు)కు కింద ఉదహరించిన కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణా కాలములో రూ.500-00 స్టైఫండ్ కూడా ఇవ్వబడును. అభ్యర్థులు తమ బయోడేటాను ధరఖాస్తు రూపంలో తయారు చేసి, కులధృవీకరణ పత్రం , తెలుపు రేషన్ కార్డు నకలు, ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలకు 1,50,000-00 వరకు, పట్టణ ప్రాంతం వారికి 2,00,000-00 మించరాదు), అభ్యర్థి ఆధార్ కార్డు, కోర్సుకు సరిపడ విద్యారతల నకలు జతచేసి "ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్.డి.ఓ. ఆఫీసు ప్రక్కన, కలెక్టరు ఆఫీసు, మహారాణీపేట, విశాఖపట్నం-530002 ఫోన్ నెంబర్:0891-2502271" ఫిబ్రవరి నెల 2వ తేదీ శనివారం సాయంత్రం 5గం.ల లోపు వ్యక్తిగతంగా గాని, పోస్టులోగాని పంపవలెను.

మహిళా వ్యాపారులకు ఉచిత శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సంస్థ (నిమ్స్మె), హైదరాబాద్ వారు సైన్స్, టెక్నాలజీ రంగంలో డిగ్రీ లేదా డిప్లమా పూర్తి చేసిన మహిళలకు ఆరంగంలో వ్యాపార ప్రారంభించాలనుకుంటున్న ఔత్సాహిక మహిళలకు నాలుగు వారాల ఎంటర్ పెన్యూర్ షిప్ డెవలప్ మెంట్ కోర్సును ఉచితంగా విశాఖపట్నం లో ఇంటిగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ మేనేజ్ మెంట్ (ఐ.ఐ.ఎ.యం) కాలేజీలో ఫిబ్రవరి 19 వతేది నుండి మార్చి 17, 2018 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 10 వ తేదీ లోగా తమ పేరును నమోదు చేసుకోవలసినదిగా కోరుచున్నాము. వివరాల కోసం డా. నూనె శ్రీనివాసరావును 23633230 / 9441834349, Email: nsr@nimsme.org లేదా డా. విజయ దుర్గరాజు, డైరెక్టర్, ఇంటిగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ మేనేజ్ మెంట్ (ఐ.ఐ.ఎ.యం) 0891-2552063 ను సంప్రదించవచ్చు.

హరిశ్చంద్రపురంలో గుణుపూర్ పాసింజరు రైలు ఆపాలి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: జాతీయరహదారికి అనుకొని ఉన్న హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌లో విశాఖపట్నం-గుణుపూర్ పాసింజరు రైలు నిలుపుదల చేయాలని ఈ ప్రాంత ప్రయాణీకులు రైల్వే ఉన్నాతాధికారలను కోరుతున్నారు. ప్రస్తుతం ఆర్టీసి బస్సులు రేట్లు రెట్టింపుగా పెరగటంతో సామాన్య ప్రయాణీకులు విశాఖపట్నం వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పందించి ఈ పాసింజరు రైలుకు హాల్టింగు కల్పించాలని ప్రయణీకులు కోరుతున్నారు.

ర్యాగింగ్ చేయడం నేరం



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఐ

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : విద్యార్థులకు ఇంటర్ విద్యే అత్యంత కీలకమని, ఈ దశ నుంచి డిగ్రీ ఆపై ఉన్నత చదువులకు వెళ్లేటప్పుడు విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో గాడి తప్పుతున్నారని కోటబొమ్మాళి ఎస్ఐ ఎస్. లక్ష్మణ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ప్రమాధాలకు, నేరాలకు కారణం యువత చెడుత్రోవలకు వెళ్లటమేనని అ పరిస్థితి విడనాడి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.వి.ఎస్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనం చెంతకు వైద్య సేవలు



మొబైల్ వేన్ ప్రారంభిస్తున్న ఎం యల్ ఏ

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్:

సీతంపేట గురువారం దోనుబాయి చంద్రన్న సంచార వాహనాన్ని పాలకొండ ఎమ్మెల్యే మీ కళావతి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గిరిజన సంతల్లో చంద్రన్న సంచారవాహనం అందుబాటులో ఉండేటట్లు చేయాలని కోరారు . ప్రతీ సంతల్లో వెల్లిసేవలు అందేటట్లు చర్యలు చేపట్టాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలోఎంపిపిలక్ష్మీ ,ఎంపిటిసి,సర్పంచ్, హెచ్ వి శారద వైద్యులు అఖిలాస్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్



2018-19 సంత్సరానికి రూ.21.54లక్షల కోట్లతో బడ్జెట్‌ను ఆర్థికశాఖా మంత్రి అరుణ్‌జెట్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఈ బడ్జెట్ పూర్తిగా నిరుత్సాహ పరిచిందని సీపీఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం అన్నారు. ఓ పత్రికా ప్రకటనలో ఆయన ప్రత్యేక రైల్వే జోన్ గురించి ఒక్క మాట కూడ మాట్లాడకపోవడం కూడా ఉత్తరాంధ్ర ప్రజల ఆశలపై నీళ్ళు జల్లిందన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణంకు నిధులు సంబంధించి ప్రస్తావనలేదని, గిరిజన యూనివర్సిటీకి సరిపడా నిధులు ప్రకటించలేదని, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు కేటాయింపులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఈ బడ్జెట్ పూర్తిగా నిరుత్సాహ పరిచిందని, దీనిని సిపియం పార్టీ విశాఖ జిల్లా కమిటీ వ్యతిరేకిస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని చంద్రబాబు ఎన్నికల ముందు విశాఖను ప్రత్యేక రైల్వేజోన్ చేస్తామని హామీనిచ్చారని, కేంద్ర, రాష్ట్రంలో అధికారంలోకి నాగేళ్ళు అవుతున్నా నేటికీ రైల్వేజోన్ ప్రకటించకపోవడం అన్యాయమన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు కె.హరిబాబు, అధికార పార్టీ ఎం.ఎల్.ఏలు ఆశలు కల్పించారు. కేంద్రంలో చక్రం తిప్పుతున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడులు విశాఖ ప్రత్యేక జోన్ వచ్చితీరుతుందని చెబుతున్నారని, కాని ఆర్థికశాఖా మంత్రి ప్రసంగంలో రైల్వేజోన్ ప్రస్తావనే లేదంటే విశాఖ ప్రజలను మరోసారి మోసం చేయడమే. విశాఖ మెట్రో రైలుకు ఈ బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించపోవడం దాలా దారుణం. జిఎస్టీ స్లాబ్‌లో పన్నులు తగ్గిస్తారని చూసిన ప్రజలకు మొండిచెయ్యి చూపారు. వేతన జీవులకు మరోసారి నిరాశే ఎదురైంది. వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిలో ఎటువంటి మార్పులకు కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించలేదు. ఆరోగ్య భీమా రూ.330లకే 5లక్షలు ప్రకటించినా అది కార్పొరేట్ ఆసుపత్రులకే ఉపయోగపడుతుందని గత అనుభవమే చెబుతుందన్నారు.

పందులకు ఆహారం సరఫరా చేసే హొటళ్లపై చర్యలు



విజయనగరం, న్యూస్‌లీడర్:

పట్టణంలో పారిశుద్యం మెరుగుపడాల్సి వుందని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ స్పష్టంచేశారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకోసం అదనపు సిబ్బందిని వినియోగించి వార్డులన్నింటిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య లోపం కారణంగా జిల్లాకు చెడ్డపేరు రాకుండా చూడాల్సిన బాధ్యత మునిసిపాలిటీపై వుందన్నారు. గతంలో పారిశుద్ధ్య నిర్వహణకోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలుచేసి పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై మునిసిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, కమిషనర్ రవీంద్ర ఇతర అధికారులతో కలెక్టర్ తన ఛాంబరులో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 50 మంది అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని వినియోగించి రాత్రి వేళల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వార్డుల్లో సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వివరించారు. వచ్చే ఆరునెలలపాటు ఈ కార్యక్రమాలు నిరంతరాయంగా చేపడతామన్నారు. ఇంజనీరింగ్ విభాగాన్ని అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విభాగంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. టెక్నికల్ ఆఫీసర్ వెంకటేశ్వర రావు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఆయన సస్పెన్షన్‌కు సిఫారసు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఉద్యోగ విధుల పట్ల అలక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిని వదిలిపెట్టేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పట్టణంలో రోడ్లపై, వీధుల్లో చెత్త పడవేసే వారికి ఫైన్‌లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లపై చెత్తను పారబోసే వారిని గుర్తించి అక్కడికక్కడే ఫైన్‌లు విధించేందుకు రోజంతా పట్టణంలో తిరిగే విధంగా నలుగురు సిబ్బందితో ఒక స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో పందుల సంచారం కారణంగానే పారిశుద్ధ్య పరిస్థితులు క్షీణిస్తున్నాయని మునిసిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పేర్కొంటూ, వీటి నిర్మూలనకు పోలీసుల సహకారం అవసరమన్నారు. వాటిని తొలగించేందుకు పోలీసుల సహకారంకోసం జిల్లా ఎస్.పి., పోలీసు శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్‌లకు లేఖ రాస్తామన్నారు. పందులకు విశాఖలోని కొన్ని పెద్ద హెూటళ్ల నుండి ఆహార వ్యర్థాల సరఫరా జరుగుతోందని, ఆహారం సరఫరా చేసే వాహనాలను గుర్తించి ఆయా హెూటళ్లపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆయా హెూటళ్ల నుండి ఆహార వ్యర్థ పదార్థాలు ఇక్కడికి తరలించకుండా జివిఎంసి కమిషనర్‌కు లేఖ రాస్తామన్నారు. పట్టణంలో నిర్మించిన ససామాజిక మరుగుదొడ్ల నిర్వహణకు ఒక ప్రైవేటు సంస్థను గుర్తించి వాటి నిర్వహణ బాధ్యతలను ఆ సంస్థకు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. పలు సంస్థలతో మాట్లాడామని, అయితే వారు పట్టణంలో వాణిజ్య ప్రాంతంలో వుండే కొన్నింటినే నిర్వహించేందుకు ముందుకు వచ్చారని అందువల్ల వాటిని అప్పగించలేదని చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు.

మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకులను క్లీన్ చేసే సంస్థలు తమ ఇష్టానుసారం అధిక ధరలు వసూలు చేస్తున్నాయని, వాటిని నియంత్రించే విధంగా మునిసిపాలిటీలో ట్యాంకుల క్లీనింగ్ చేసేందుకు ఒక ధరను నిర్ణయించి వారు ఆ ధర మేరకే ప్రజల నుండి వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పట్టణ ఆరోగ్య అధికారి డా.శివప్రసాద్, సహాయ కమిషనర్ కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ నిరుద్యోగ
అభ్యర్థులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్టీల్ ప్లాంట్ లో ఖాళీల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం జనవరి31 నుండి ఫిబ్రవరి 4 వరకు పరీక్ష నిర్వహించాల్సి ఉండగా కోర్టు కేసు కారణంగా పరీక్ష ఆగి పోయిన విషయం అందరికీ తెలిసిందే. దీని పైన డివైఎఫ్ఐ నగర కమిటీ ఒక ప్రకటనలో ఖండిస్తున్నామని తెలిపింది. ఈ పరీక్షకి 70 వేల మంది అప్లికేషన్ పెట్టి, కోచింగ్ సెంటర్‌లకి డబ్బులు, సమయం ఎంతో వెచ్చించి ప్రిపేర్ అయ్యారని వీరికి న్యాయం చేయాలని నగర కమిటీ కోరింది. అంతే కాకుండా వివిధ ప్రాంతాలకి ట్రైన్ రిజర్వేషన్‌లు కూడా చేసుకున్నారని తెలిపింది. నిరుద్యోగ యువకుల సమయం వృధాతో పాటు, న్యాయం కూడా జరగడం లేదని, దీనికి ప్లాంట్ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి పరీక్ష వెంటనే జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేసింది.

విశాఖ ప్రజానీకాన్ని నట్టేట ముంచిన మోడీ, చంద్రబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం విశాఖ ప్రజానీకాన్ని మరోసారి మోసం చేసింది. ఈరోజు అరుణ్ జైట్లీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ టీడీపీ, బీజేపీల దగా కోరుతనానికి నిదర్శనమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యదర్శి ఆర్ఎస్ మాధవి అన్నారు. విశాఖకి రైల్వేజోన్, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, ఉత్తరాంధ్రాకి ప్రత్యేక ప్యాకేజీ సాధిస్తామని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన వీళ్ళు "ఏరు దాటాకా తెప్ప తగలేసినట్లు" నాలుగు సంవత్సరాలైనా విభజన చట్టంలో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తెలుగు ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేసారని, విశాఖకి కేంద్రం మొండి చేయి చూపించడంలో చంద్రబాబునాయుడు అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బిజెపితో అంటకాగుతున్న చంద్రబాబు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను, హక్కులను సాధించాలన్న చిత్తశు ద్ధి ఏమాత్రం లేకుండా తెలుగు ప్రజల జీవితాలను మోదీకి, కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టారని, ఒకపక్క కేంద్రం విశాఖ అభివృద్ధికి తలమానికమైన ప్రభుత్వరంగ పరిశ్రమలను తెగనమ్మాలని చూస్తుంటే దానిని అడ్డుకోకుండా, రాష్ట్రానికి కేంద్రం నుండి రావలసిన నిధులను, రైల్వేజోన్ పైన ప్రశ్నించకుండా ఉండటం చూస్తుంటే దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు అర్థమవుతోందని, విశాఖ రైల్వే జోన్ కోసం, ఉత్తరాంధ్ర ప్యాకేజీ కోసం రాబోయే కాలంలో ప్రజానీకం యావత్తుని సమాయత్తం చేసి పోరాటం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ ఏ.యూ. బంద్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ వై.యస్. ఆర్.యస్.యు అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్శిటీలలో బంద్ లో భాగంగా ఏ.యూ.లో బంద్ నిర్వహించినట్లు తెలిపారు. ముందుగా ఏ.యూ. ఆర్ట్స్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, లా-కళాశాల, సైన్స్ కళాశాల, ఫార్మశీ కళాశాలలను బంద్ నిర్వహించినట్లు తెలిపారు. లా, సైన్స్ కళాశాలలో క్లాసులను బంద్ చేసి ర్యాలీగా బయలుదేరి ఏ.యూ. మెయిన్‌గేట్ లోగా వద్ద ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వై.యస్.ఆర్.యస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తార్వత రాష్ట్రం ఆర్థికంగా చిన్నాభిన్నం అయినది, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదాతో మాత్రమే సాధ్యమని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం జగన్‌మోహన్‌రెడ్డిగారు మాత్రమే పోరాడుతున్నారు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో చంద్రబాబు, మోదీగారు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోని వచ్చి 4 సంవత్సరాలు అయిన ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజల పీకకోయటమేనని అన్నారు. విభజన హామీలలో ఇచ్చిన ఉత్తరాంధ్ర రైల్వేజోన్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా విషయంలో ఎ.పి.కి సంబంధించి ఏ రాజకీయపార్టీ ఎం.పి.లు అయిన పార్లమెంటులో ప్రశ్నించకపోతే వారిని అడ్డుకుంటామని హెచ్చరించారు. పార్లమెంటులో అన్నీ పార్టీల ఎం.పి.లు ప్రత్యేక హోదా కోసం పోరాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శి బి.మోహన్‌బాబు,పి.సురేష్‌బాబు, యువజన విభాగ అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, ఏ.యూ. అధ్యక్షులు రాజ్‌కమల్, విద్యార్థి నాయకుడు గౌరీశంకర్, వి.సతీష్, రాజారాం, సాయిక్రిష్ణ యాదవ్, క్రాంతి, నికేష్, హరీష్, ఉమా, గౌతమ్ యాదవ్, రామిరెడ్డి, చార్లీ క్రిస్టోఫర్, పృధ్వీ, కిశోర్, పవన్, సుమంత్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులో పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రంగం సిద్ధం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: ఈ నెల 11వ తేదీ నుంచి మూడోవ విడతగా నిర్వహించనున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రంగం సిద్ధం చేస్తున్నామని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎ. అప్పన్న అన్నారు. ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ కోటబొమ్మాళికి సంబంధించి ప్రభుత్వ కళాశాలలో బైపీసీ నుంచి 60మంది, ఎంపీసీ నుంచి 77 మంది, వంశధార కళాశాల నుంచి 16 మంది, విక్టరీ నుంచి 20 మంది (రెండు సంవత్సరాలకు సంబంధించి రెండు గ్రూప్‌ల నుంచి) హాజరుకానున్నారన్నారు. అయితే మునుపు ఎన్నడు లేని విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించనున్నారు.

రెవెన్యూ స్పోర్ట్స్ మీట్ 2018



టెక్కలి, న్యూస్‌లీడర్:

జనవరి29 నుండి 31వరకు ఎ.పి.ఆర్.ఎస్.ఎ.వారి అధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ స్పోర్ట్స్ మీట్ 2018లో టెక్కలి డివిజన్ విజేతలకు రెవెన్యూ డివిజన్ అధికారి వారు శుభాకాంక్షలు తెలియజేసి, ఫిబ్రవరిలో కాకినాడ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలలో ఉత్తమ బహుమతులు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి కోరారు . గడిచిన పోటీలలో టెక్కలి డివిజన్‌కు కబడ్డీ, సెటిల్ సింగల్, డబుల్ రన్నర్ ఆఫ్, చెస్ 2 స్థానం, టెన్నికోయిట్ విన్నర్, 50 సం. పైబడిన అథ్లెటిక్స్ మగ, ఆడ వారి అన్ని విభాగాల్లో ప్రథమ స్థానము, 400 మీటర్స్ రిలే ఆడ, మగ విన్నర్స్, మ్యూజికల్ చైర్ రన్నర్ ఆఫ్, టాగ్ ఆఫ్ వార్ విన్నర్ మొదలై విభాగాలలో గెలుపొందారు, గెలిచినవారందరుకు, ఎ.పి. ఆర్.ఎస్.ఎ, టెక్కలి బట్టుకు ప్రెసిడెంట్ టెక్కలి తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, కార్యదర్శి బి.వి.వి.యస్ రాజు, ట్రెజర్ రెయ్యి.రామారావు, ఏ.ఓ. సోమేశ్వరరావు, డి.టి. గణపత,లకు జిల్లా కలెక్టర్ దనుంజయ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌గా సుధాకర్ ఖరారు



అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలక మండలి చైర్మన్ పదవికి కడప జిల్లాకు చెందిన టీడీపీ నేత పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ఖరారైనట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. పాలక మండలి మొత్తం వివరాలు ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశముంది. సుధాకర్ యాదవ్ విషయంలో ఆర్ఎస్ఎస్ నుంచి గతంలో కొంత అభ్యంతరం వ్యక్తమైంది. కానీ, తర్వాత ఉభయపక్షాల మధ్య చర్చలతో అభ్యంతరం పరిష్కారమైందని చెప్తున్నారు.

మహారాష్ట్రలో భూకంపం

3.4 తీవ్రతతో ప్రకంపనలు

మహారాష్ట్ర: మహారాష్ట్రలోని సతారా పట్టణ సమీపంలో ఈ ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 3.4 తీవ్రతతో కూడిన ప్రకంపనలు నమోదైనట్టు భారత భూభౌతిక శాస్త్ర విభాగం వెల్లడించింది. ఉపరితలానికి సుమారు 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉందని అధికారులు తెలిపారు. 3.4 తీవ్రతతో వచ్చే భూకంపాలు ఎటువంటి హానీ కలిగించబోవని అన్నారు.తొలి ప్రకంపన ఉదయం 7.11 గంటల సమయంలో నమోదైందని, ఆపై మరికొన్ని స్వల్ప ప్రకంపనలు వచ్చాయని అన్నారు. కాగా, భూకంపం వస్తోందని ప్రజలు ఇళ్లలోంచి వీధుల్లోకి పరుగులు పెట్టారు. ఈ భూకంప నష్టంపై వివరాలు అందాల్సి వుంది. కాగా, జనవరి 31న ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా 6.2 తీవ్రతతో భూకంపం రాగా, దాని ప్రభావం ఉత్తరాది వరకూ కనిపించిన సంగతి తెలిసిందే.

ఫిడేల్ క్యాస్ట్రో కుమారుడు ఆత్మహత్య



ఫిడేల్ క్యాస్ట్రో డియాజ్ బలార్ట్



ఫిడేల్ క్యాస్ట్రో

హవానా: క్యూబా దివంగత అధ్యక్షుడు, కమ్యూనిస్టు నేత ఫిడేల్ క్యాస్ట్రో పెద్ద కుమారుడు ఫిడేల్ క్యాస్ట్రో డియాజ్ బలార్ట్(68) ఆత్మహత్య చేసుకున్నారు. గత కొంతకాలంగా డిప్రెషన్‌తో బాధపడుతున్న డియాజ్ ఈ ఉదయం బలవన్మరణానికి పాల్పడినట్లు క్యూబా అధికారిక మీడియా గ్రాన్మా పేర్కొంది.డియాజ్‌ను స్థానికంగా ఫిడెలిటో అని పిలుస్తారు. ఈయన క్యాస్ట్రో మొదటి భార్య మిర్టా డియాజ్ బలార్ట్ కుమారుడు. 1949 సెప్టెంబరు 1న డియాజ్ జన్మించారు. అప్పటి సోవియట్ యూనియన్‌లో శాస్త్రవేత్తగా పనిచేశారు. న్యూక్లియార్ పవర్ ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేయడంలో కీలకంగా పనిచేశారు. ప్రస్తుతం క్యూబా ప్రభుత్వానికి శాస్త్ర సలహాదారుగా పనిచేస్తున్నారు. అంతేగాక., క్యూబా అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు ఉపాధ్యక్షుడిగా వ్యవహ రిస్తున్నారు.అయితే గత కొంతకాలంగా డియాజ్ డిప్రెషన్‌తో బాధపడు తున్నారు. దీంతో కొంతమంది వైద్యుల బృందం ఆయనకు కొన్ని నెలల నుంచి చికిత్స అందిస్తోంది. అయినప్పటికీ తీవ్రంగా కుంగిపోయిన డియాజ్ శుక్రవారం ఆత్మహత్య చేసుకుని మృతిచెందారు.

బడ్జెట్‌లో రాష్ట్రంపై శీతకన్ను

విశాఖపట్నం, న్యూస్‌లీడర్

విభజనతో అన్ని రకాలుగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలని విభజన సమయంలో భారతీయ జనతా పార్టీ ఘంటా పథంగా చెప్పింది. దీరా తాము అధికారంలోకి వచ్చాక సాంకేతిక కారణాల వల్ల ప్రత్యేకహోదా సాధ్యం కాదని తేల్చింది. మరి హామీ ఇచ్చే ముందు ఈ సాంకేతిక కారణాలు ఎందుకు గుర్తురాలేదో భాజపా అగ్రనేతలకే తెలియాలి. అదేవిధంగా ప్రత్యేక రైల్వేజోన్ అంశం కూడా భాజపా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేశాక తెరమరుగైపోయింది. ఆనాటి నుంచి పోరాటాలు జరుగుతూ ఉన్నా కేంద్రం దున్నపోతు మీద వర్షం కురిసిన వైఖరినే ప్రదర్శిస్తూ వచ్చింది.

విభజన
హామీలకు దిక్కులేదు
కీలక అంశాల
ప్రస్తావన లేదు
ఇంకా 'మిత్రధర్మం'
కొనసాగిస్తారా ?



చంద్రబాబు పరిస్థితి దయనీయం



ఇక రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి పరిస్థితి దయనీయంగా తయారైంది. ప్రతిపక్షాలన్నీ రైల్వే జోన్, ప్రత్యేక హోదాల కోసం పోరాటాలు చేస్తుండగా చంద్రబాబు నాయుడు చేష్టలుడిగి కూర్చోడం తప్ప ఏమీ చేయలేకపోయారు. భాజపా తీరు పట్ల చంద్రబాబు సర్దుకుపోయే వైఖరికి కారణాలు ఏమైనప్పటికీ ఈ బడ్జెట్ మీద ఆయన భారీ అంచనాలు పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఇన్నాళ్ళూ కేంద్రం ఈ రెండు అంశాలపై స్పందించకపోయినా బడ్జెట్ మాత్రం తప్పక ఆశాజనకంగా ఉంటుందని అంచనా వేస్తూ వచ్చారు. ఇదే ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టే చివరి పూర్తిస్థాయి బడ్జెట్ కావడం, సార్వత్రిక ఎన్నికలకు ఇక ఏడాది మాత్రమే ఉండడంతో వంటి కారణాలతో ఆంధ్రకు పెద్ద ఎత్తున నిధులు సమకూరుతాయని అంచనా వేశారు. బహుశా ఇన్నాళ్ళూ ఎదురు చూసింది కూడా ఈ బడ్జెట్ కోసమే అయి ఉండవచ్చు. కాని అంచనాలు పూర్తిగా తలక్రిందులయ్యాయి. నాలుగేళ్ళు ఎదురు చూసిన చంద్రబాబు నాయుడికి కేంద్ర బడ్జెట్ ఏమాత్రం రుచించలేదు. ఈ బడ్జెట్‌లో ఆంధ్రకు వచ్చిన నిధులు చూస్తే భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ప్రత్యేక హోదా లేదు, రెవెన్యూ లోటు భర్తీ లేదు. రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయింపు లేదు, రైల్వేజోన్‌పై కనీస ప్రకటన కూడా లేదు. పోలవరం ఊసే లేదు. రాష్ట్రానికి అతి ముఖ్యమైన ఈ నాలుగు అంశాలపై కేంద్ర బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది.

పోలవరం భవిష్యత్ ప్రశ్నార్థకం

ఈ ఏడాది బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టు ప్రస్తావన లేకపోవడంతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన నాటి నుంచి ఇప్పటివరకు కేంద్రం నుంచి వచ్చింది చాలా తక్కువ కాగా భారీ మొత్తంలో రావలసి ఉంది. ఇప్పటి వరకు రాష్ట్రం సమర్పించిన బిల్లులు, కేంద్రం ఇచ్చిన నిధులను బట్టి చూస్తే వచ్చే సంవత్సరం నాటికి పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ. 44 వేల కోట్లు అందించవలసి ఉంది. పరిస్థితుల దృష్ట్యా ఇది ఎంతవరకు సాధ్యమో అనే సందేహం కలుగు తోంది. దీనిని బట్టి 2019 నాటి పోలవరం తొలిదశ లక్ష్యం ఏ మేరకు నెరవేరుతుందో ప్రశ్నార్థకమవుతోంది.

అన్నీ కంటి తుడుపు కేటాయింపులే

ఈ బడ్జెట్‌లో విభజన చట్టంలోని హామీలకు సంబంధించి కొన్ని విద్యాసంస్థలకు మాత్రమే నిధులు కేటాయింపు జరిగింది. అదికూడా గత బడ్జెట్‌తో పోలిస్తే మొత్తం పది విద్యాసంస్థలకు కలిపి రూ.32.53 కోట్లు మాత్రమే పెరిగింది. అయితే గత బడ్జెట్‌లో లేని పారిశ్రామిక రాయితీలు రూ.50 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. ఇక సాధారణ పద్దుకింద విశాఖ స్టీల్ ప్లాంట్, డ్రెడ్జింగ్ కార్పోరేషన్, హిందుస్థాన్ షిప్ యార్డ్, విశాఖ పోర్ట్‌ట్రస్ట్‌లకు ఇచ్చే మొత్తం కూడా గత బడ్జెట్ కంటే రూ. 264.92 కోట్లు తక్కువ కేటాయించింది. ముఖ్యంగా పెట్టుబడుల ఉపసంహరణ పేరిట ప్రయివేటు పాలవుకుండా కాపాడాలంటూ ఆందోళన జరుగుతున్న వేళ విశాఖలోని డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) సంస్థకు గతేడాది 325 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో దానిని 19 కోట్లు కు పరిమితం చేశారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా నష్టాలు చవిచూసిన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గతేదాది కంటే రూ. 491 కోట్లు తక్కువ కేటాయించడం గమనార్హం.

మిత్రధర్మం కొనసాగేనా !



భాజపా, తెదేపా నేతలల మధ్య మాటల యుద్ధం జరుగుతున్నా బాబు చాలా కాలం పాటు మౌనంగానే ఉన్నారు. కాని అవి తీవ్ర రూపం దాల్చాక బాబు నోరు విప్పక తప్పలేదు. అప్పుడు కూడా మిత్రధర్మం పాటిస్తున్నామంటూ చెప్పుకొచ్చారు. ఇప్పుడు సొంత పార్టీ నేతలే బాబుపై ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తోంది. మిత్రధర్మం ఇంకెంతకాలం అంటూ పార్టీ సీనియర్ నేతలు ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. ఇలాగైతే కష్టమని, భాజపాతో తెగతెంపులు చేసుకోవడం అనివార్యమని సూచిస్తున్నారు. రాష్ట్రంలో భాజపా మీద ఇప్పటికే ప్రజల్లో అసహనం నెలకొందని, మిత్రధర్మం అంటూ కాలం వెళ్ళబుచ్చితే తమ పార్టీ మీద కూడా ప్రజలకు అదే భావం ఏర్పడుతుందని పలువురు సీనియర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు చూశాక, త్వరలో చంద్రబాబు నాయుడితో సమావేశమయ్యి, భాజపాతో తాడోపేడో తేల్చుకొనే అంశంపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోవాలని సీనియర్లు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితిలో బాబు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి.



అమెజాన్‌లో మంత్రి నారా లోకేష్

ఏపీలో క్లౌడ్ సెంటర్ ఏర్పాటుకు అమెజాన్ ఆసక్తి



అమరావతి: అమెజాన్ వైస్ ప్రెసిడెంట్ ఫర్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ మైకేల్ పంక్, డేవిడ్ రాత్ సీనియర్ ప్రొడక్ట్ మ్యానేజర్‌తో సియాటిల్‌లో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. టెక్నాలజీ అనుసంధానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తరువాత లక్ష్యాలు పెట్టుకొని పనిచేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక్కటిగానూ, 2029 దేశంలో నెంబర్ వన్ స్థానంలోనూ, 2050కి ప్రపంచంతోనూ పోటీ పడాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని లోకేష్ అన్నారు. 15 శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 12 శాతం వృద్ధి సాధించామని, మిగిలిన మూడు శాతం వృద్ధి ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో ఫైబర్ నెట్ ఏర్పాటు చేసి, 149 రూపాయిలకు వైఫై, టెలివిజన్, టెలిఫోన్ అందిస్తున్నామన్నారు. ఫైబర్ నెట్ ద్వారా అమెజాన్ ప్రతి ఇంటిక్ చేరితే పెద్ద ఎత్తున రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందన్నారు. ఈ ప్రగతి ప్లాట్ ఫార్మ్ ద్వారా ప్రభుత్వ సమాచారం అంతా ఒకే వేదిక పైకి తీసుకొచ్చి,సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామని, సెన్సార్లు, డ్రోన్లు, ఐఓటి ద్వారా ఎప్పటికప్పుడు పెన్షన్స్, రేషన్, వాతావరణం, భూ సార పరీక్షలు తదితర అంశాలు రియల్ టైంలో తెలుసుకుంటున్నామని చెప్పారు. రాబోయే కాలంలో క్లౌడ్ సర్వీసెస్, ఐఓటికు పెద్ద ఎత్తున డిమాండ్ పెరగబోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను క్లౌడ్ హబ్‌గా మార్చేందుకు అనేక చర్యలు తీసుకున్నామని వివరించారు. స్టార్ట్ అప్ కంపెనీలు, విద్యా, ఆరోగ్య రంగాలను అభివృద్ధి చేసేందుకు స్వచ్ఛంధంగా క్లౌడ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తామని చెప్పారు. క్లౌడ్ సెంటర్ ఏర్పాటు, ఫుల్ ఫిల్ మెంట్ సెంటర్ ఏర్పాటుపై ఇండియాలోని తమ బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అమెజాన్ వైస్ ప్రెసిడెంట్ ఫర్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ మైకేల్ తెలిపారు.

అప్పటి బాంబు..ఇప్పుడు కనిపించింది



హాంకాంగ్ : యుద్ధాలు వచ్చాయి.. పోయాయి.. కానీ బాంబులు మాత్రం అలాగే ఉన్నాయి. ఏళ్ల తర్వాత బయటపడుతూ బెంబేలెత్తిస్తు న్నాయి. హాంకాంగ్‌లో ఓ భారీ బాంబు బయటపడింది. వెయ్యి పౌండ్ల బరువు ఉన్న రెండో ప్రపంచ యుద్ధ కాలానికి చెందిన ఓ బాంబును హాంకాంగ్‌లో రద్దీగా ఉండే వాణిజ్య సముదాయాల వీధిలో గుర్తించారు. పోలీసులు, బాంబు నిర్వీర్య బృందాలు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి దానిని పేలకుండా బయటకు తీశారు. అనంతరం నిర్వీర్యం చేశారు. దీనిపై హాంకాంగ్ పోలీసులు వివరాలు చెబుతూ గడిచిన వారంలోనే ఇది రెండో బాంబు అని చెప్పారు.రెండో ప్రపంచ యుద్ధకాలంలో పలు ప్రాంతాల్లో భూమి లోపల బాంబులు పేలకుండా పడిపో యి ఉన్న విషయం తెలిసిందే. ఏదైనా నిర్మాణం చేయాలనుకున్న ప్పుడు జరిపే తవ్వకాల్లో ఇవీ అనూహ్యంగా బయటపడుతు న్నాయి. తాజాగా బయటపడిన బాంబు అమెరికా తయారు చేసిన ఏఎస్-ఎం65 బాంబు అని, ప్రస్తుతం అది బయటపడిన చోటు ఒకప్పుడు జపాన్ ఆదీనంలో ఉండేదని అధికారులు చెప్పారు. దాదాపు 4000 మందిని ఆ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి తరలించి రాత్రికి రాత్రి తీవ్రంగా శ్రమించి ఆ బాంబు నిర్వీర్యం చేశారు.

నటి సనూషాపై లైంగిక వేధింపులు



హీరోయిన్లపై లైంగిక వేధింపుల పరంపర కొనసాగుతూనే ఉంది. బుధవారం నటి అమలాపాల్‌ను లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యాపారవేత్తను చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది సద్దుమణుగక ముందే నటి సనూషా అత్యాచార వేధిపులకు గురైంది. మలయాళ నటి అయిన ఈమె తమిళంలో రేణిగుంట, భీమ చిత్రాల్లో నటించిది. ఇటీవల శశికుమార్ చిత్రం కొడివీరన్‌లోనూ నటించింది. బుధవారం రాత్రి కున్నూర్ నుంచి తిరువనంతపురం రైలులో ప్రయాణం చేస్తుండగా ఆంటోబోస్ అనే వ్యక్తి నిద్రిస్తున్న సనూషపై లైంగిక వేధిపులకు పాల్పడ్డాడు. దీనిపై సనూష టీటీఈకి ఫిర్యాదు చేసింది. వెంటనే రైల్వే పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అంటోబోస్ తమిళనాడుకు చెందిన వ్యక్తిగా సమాచారం.

వామ్మో ఐపీఎల్‌పై ఇన్ని ట్వీట్లా !

బెంగళూరు: మన దేశంలో ఐపీఎల్‌కు ఉన్నంత క్రేజ్ ఏ లీగ్‌కు ఉండదు. అలాంటి లీగ్‌లో ఆటగాళ్ల ఎంపికకు జనవరి 27, 28న బెంగళూరులో వేలం నిర్వహించారు. ఈ రెండు రోజులు సామాజిక మాధ్యమాల్లో ఐపీఎల్ హాట్ టాపిక్‌గా మారింది. ఐపీఎల్‌పై ఈ రెండు రోజుల్లో చేసిన ట్వీట్లు ఎన్నో తెలుసా.. సుమారు 7,70,000. ఇందులో ఎక్కువగా ఇంగ్లాండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్ గురించే నెటిజన్లు మాట్లాడుకున్నారట.అంతేకాదండోయ్ వేలాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన వారి సంఖ్య కూడా భారీగా పెరిగిందట. గతంతో పోలిస్తే 335శాతం పెరిగిందట. తాజాగా ట్విటర్ గణాంకాలను ఓ సర్వే సంస్థ వెల్లడించింది. ఇందులో జనవరి 27, 28న ఐపీఎల్ గురించే నెటిజన్లు ఎక్కువ ట్వీట్లు చేసినట్లు తెలిపింది. 'ఐపీఎల్ 2018 ఆక్షన్' హ్యాష్ ట్యాగ్ పేరిట సుమారు 7,70,000లకు పైగా ట్వీట్లు నమోదు కాగా అందులో 2,30,000 ట్వీట్లు ఇంగ్లాండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌పై నమోదయాయట.ఈ ఏడాది నిర్వహించిన వేలంలో స్టోక్స్ అందరి కంటే ఎక్కువ ధరకు అమ్ముడైన సంగతి తెలిసిందే. రాజస్థాన్ రాయల్స్ స్టోక్స్ కోసం రూ.12కోట్లు వెచ్చించింది. అలాగే రాజస్థాన్ రాయల్స్ జట్టు గురించే ఎక్కువ మంది చర్చించుకున్నారట.





ముగిసిన ఇన్నర్‌వీల్ శిక్షణా తరగతులు

కర్నూలు: ఇన్నర్‌వీల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో థోన్ ఒమేగా ట్రెయినింగ్ సెంటర్ మహిళలకు నిర్వహించిన వృత్తివిద్య శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఎంపీడీఓ కేథరిన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి మాట్లాడుతూ పేదలు, వృద్ధులు,అనాధలకు తమ సంస్థ అండగా ఉంటుందన్నారు. మహిళా సాధికారత కోసం క్లబ్ సభ్యులంతా శ్రమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు లక్ష్మి ప్రషీద్, విమలావతమ్మ, కృష్ణవేణి, మాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆపిల్ అంచనాలు మించిపోయింది



కాలిఫోర్నియా : టెక్ దిగ్గజం ఆపిల్ రికార్డు సృష్టించింది. గతేదాది చివ రి మూడు నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల లాభాలు వచ్చాయని, అంచనావేసిన దానికంటే అధికంగా కొత్త స్మార్ట్‌ఫోన్ ఐఫోన్ ఎక్స్ విక్రయాలను నమోదుచేసినట్టు తెలిసిం ది. రెవెన్యూలు సైతం 13 శాతం పెరిగి 88.3 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు కంపెనీ వెల్లడించింది. ఆపిల్ చరిత్రలోనే ఇది అతిపెద్ద క్వార్టర్ అని, తామే ఆశ్చర్యపోయినట్టు ఆపిల్ ఎగ్జిక్యూటివ్ టిమ్ కుక్ తెలిపారు. కొత్త ఐఫోన్ లైనప్‌లో ఎక్కువ మొత్తంలో రెవెన్యూ ఆర్జించినట్టు పేర్కొన్నారు. తమ అంచనాలకు మించి ఐఫోన్ ఎక్స్ దూసుకుపోయిందని, నవంబర్ నెలలో తాము సరుకు రవాణా ప్రారంభించినప్పటి నుంచి ప్రతి వారం టాప్ సెల్లింగ్ ఐఫోన్‌గా ఇదే నిలిచినట్టు ఆపిల్ పేర్కొంది.

టెస్ట్ క్రికెట్ బంగ్లాదేశ్ సంచలనం



న్యూఢిల్లీ: చిట్టగాంగ్‌లో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో బంగ్లాదేశ్ చరిత్ర సృష్టించింది. తొలి ఇన్నింగ్స్‌లో 513 పరుగులకు ఆలౌటైన బంగ్లాదేశ్‌కు టెస్టుల్లో ఇది ఐదో అత్యధిక స్కోరు. అంతేకాదు.. ఒక బై కానీ, లెగ్ బై కానీ లేకుండా 513 పరుగులు చేయడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. గతంలో ఈ రికార్డు ఆస్ట్రేలియా పేరు మీద ఉండేది. 2014లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఏడు వికెట్ల నష్టానికి 494 పరుగులు చేసింది. ఈ మొత్తం స్కోరులో బై ద్వారా గానీ, లెగ్ బై ద్వారా కానీ ఒక్క పరుగు కూడా రాలేదు. మూడేళ్ల తర్వాత ఇప్పుడా రికార్డును బంగ్లాదేశ్ తుడిచిపెట్టేసింది. ఈ టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 513 పరుగులకు ఆలౌట్ అయింది. మొమినుల్ హక్ 176 పరుగులు చేయగా, ముష్ఫికర్ రహీం 92 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు.అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక గురువారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 187 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్ 83, ధనంజయ డి సిల్వా 104 పరుగులతో క్రీజులో ఉన్నారు.

ఒక్క బై కానీ, లెగ్ బై కానీ లేకుండా 513 పరుగులు

494 పరుగులతో ఆసీస్ పేరుపై ఉన్న రికార్డు బద్దలు

శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో ఘటన

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శనివారం 3-2-2018

కృష్ణగాడి వీర ప్రేమగాథ లాంటి హిట్ సినిమాతో కథానాయికగా పరిచయమైంది మెహ్రీన్ కౌర్. ఇలా తొలి సినిమాతోనే సక్సెస్ చూసిన హీరోయిన్లు వెంట వెంటనే సినిమాలు చేసేస్తుంటారు. మెహ్రీన్ కు కూడా నాలుగు సినిమాల్లో అవకాశాలైతే వచ్చాయి కానీ.. వాటిలో ఒకదాని తర్వాత ఒకటి కాకుండా అన్నీ కలిపి రెండు మూడు నెలల వ్యవధిలో రిలీజయ్యాయి.

జోరులేని మెహ్రీన్ కెరీర్

మెహ్రీన్ రెండో సినిమా 'మహానుభావుడు' సూపర్ హిట్టయి ఆమెకు మంచి పేరు తెచ్చింది. ఆ తర్వాత 'రాజా ది గ్రేట్' కూడా మంచి ఫలితాన్నే అందించి ఆమెను హ్యాట్రిక్ హీరోయిన్ అనిపించింది. ఈ ఊపులో మెహ్రీన్ చాలా పెద్ద రేంజికి వెళ్లిపోతుందని.. ఆమెకు స్టార్ హీరోల సరసన అవకాశాలు వచ్చేస్తాయని అనుకున్నారు. కానీ కట్ చేస్తే.. మెహ్రీన్ కెరీర్ ఇప్పుడు ఆశించిన స్థాయిలో లేదు. 'రాజా ది గ్రేట్' తర్వాత మెహ్రీన్ నుంచి వచ్చిన 'కేరాఫ్ సూర్య' 'జవాన్' తుస్సుమనిపించాయి. మెహ్రీన్ కెరీర్ తిరోగమనంలో పయనించింది. ఇప్పుడు మెహ్రీన్ చేతిలో ఒక్క సినిమా కూడా ఉన్నట్లుగా లేదు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి

గాయత్రి విద్యాసంస్థల అధినేత ఎ.ఎస్.ఎన్. ప్రసాద్



విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న దృశ్యం





విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విద్యార్థుల్లో సృజనాత్మకతకు అనుగుణంగా బోధన ఉండాలని ప్రముఖ సాంకేతిక నిపుణులు, గాయత్రి విద్యాసంస్థల అధినేత ఎ.ఎస్.ఎన్. ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డులోని గాయత్రి విద్యాపరిషత్ (ఎంఎల్‌బిటి) పాఠశాలలో విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ విద్యతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించే విధంగా బాలలకు ప్రోత్సాహం అందించాలన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గాయత్రి విద్యాపరిషత్ ఉపాధ్యక్షులు ఆచార్య డి.దక్షిణామూర్తి మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా ప్రాజెక్ట్ విధానంలో బోధన వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం వృద్ధి చెందుతుందన్నారు. విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో 900 మంది చిన్నారులు శాస్త్ర, సాంకేతిక, విద్య, వైజ్ఞానిక రంగాలకు సంబంధించి సుమారు 300 నమూనాలను ప్రదర్శించారన్నారు. పాఠశాల సమన్వయ అధికారి ఆచార్య డి.వి. కామేశ్వరరావు మాట్లాడుతూ తమ విద్యార్థులకి ప్రయోగాత్మకంగా పలు అంశాల్లో శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. విదార్థులను సాంకేతికంగా ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అత్యాధునిక వసతులతో కూడిన కంప్యూటర్ ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. పిల్లల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారిచేతనే సొంతగా ప్రాజెక్ట్‌లు చేయించి ప్రదర్శించడం జరిగిందన్నారు. కాగా విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్ట్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. సౌరశక్తితో నడిచే యంత్రాలు, స్మార్‌సిటీకి సంబంధించిన ప్రాజెక్ట్, కాలుష్యం, ఈ వేస్టేజ్‌లతో భవిష్యత్తులతో కలిగే అనర్థాలు గురించి విద్యార్థులు తమ ప్రాజెక్ట్‌ల ద్వారా వివరించి అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ కె.మధురవాణి, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







ఎగ్జిబిషన్‌లో తమ నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, తిలకిస్తున్న తల్లిదండ్రులు

ఘనంగా గుడ్‌షెపర్డ్ స్కూల్

వార్షికోత్సవం

ప్రోత్సాహంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్‌దండే



ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్‌దండేను సత్కరిస్తున్న మాజీ మంత్రి దాడి

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: దేశ భవిష్యత్తు నేటి విద్యార్థినీ, విద్యార్థులపైనే ఆధారపడి ఉందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్‌దండే అన్నారు. గురువారం రాత్రి స్థానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో గుడ్‌షెపర్డ్ స్కూల్ 39వ వార్షికోత్సవ వేడుకులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు తర్వాత ఉపాధ్యాయులేనని ప్రేరణ అన్నారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు బాధ్యతగా క్రమశిక్షణతో పెంచాలన్నారు. అలాంటప్పుడే అంకితభావంతో విద్యార్థి లక్ష్యం సాధించడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ర్యాంకులను చూడకుండా విద్యార్థి ఏ మేరకు చదువులో వృద్ధి చెందుతున్నాడో చూడాలని కాంతిలాల్ దండే అన్నారు. డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి ఉన్నతికి కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో చదువుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, అమెరికాకు చెందిన ప్రొఫెసర్ విన్‌సెంట్, స్కూల్ కరస్పాండెంట్ పాల్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఏపీ రాష్ట్ర నాయి బ్రహ్మణ సేవా సంఘం యువజన అధ్యక్షుడిగా నూకరాజు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రహ్మణ సేవ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా వెంపటాపు నూకరాజు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర నాయిబ్రాహ్మణ సేవా సంఘం మహాజన సభలో జరిగిన ఎన్నికల్లో భాగంగా నూకరాజును ఈ పదవీలో ఎంపికచేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నాయి బ్రహ్మణ వర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు. గతంలో ఉపాధ్యక్షుడిగా, సిటీ అధ్యక్షుడి, జిల్లా కార్యదర్శిగా విశేష సేవలు అందించామన్నారు. తన సేవలో గుర్తించి ఈ బాధ్యతలును అప్పజెప్పడం జరిగిందన్నారు. తనపై నమ్మకం వుంచి ఇచ్చిన అధికారాన్ని నాయి బ్రహ్మణల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



మూవీ రివ్యూ

ఆద్యంతం హాస్యంతో సాగిన ఛలో



'ఊహాలు గుసగుసలాడే' చిత్రంతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న యువ కథానాయకుడు నాగశౌర్య. ఆ తర్వాత 'కల్యాణ వైభోగమే', 'ఒక మనసు', 'జ్యో అచ్యుతానంద', 'కథలో రాజకుమారి' వంటి చిత్రాలతో వరుస విజయాలు అందుకున్నారు. మధ్యలో కొన్ని అపజయాలు ఎదురైనా, విభిన్న కథలనే ఎంచుకుంటూ ముందుకు వెళ్తున్నారు. దాదాపు ఏడాది విరామం తర్వాత వెంకీ కుడుముల దర్శకత్వంలో నాగశౌర్య నటించిన చిత్రం 'ఛలో'. దర్శకుడితో కలిసి ఈ చిత్ర కథకు మెరుగులు దిద్దడంతో పాటు, సొంత నిర్మాణ సంస్థలో దాన్ని తెరకెక్కించడం విశేషం. అంతేకాదు, ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అగ్ర కథానాయకుడు చిరంజీవిని పిలిచి మరీ ఆశీస్సులు తీసుకున్నారు. 'ఛలో'తో నాగశౌర్య మరో విజయాన్ని అందుకున్నారా? సొంత నిర్మాణ సంస్థలో చేసిన తొలి చిత్రం ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది?

కథపరంగా : హరి(నాగశౌర్య)కి చిన్నప్పటి నుంచి గొడవలంటే మహాఇష్టం. ఇద్దరు గొడవ పడుతుంటే చూసి తెగ ఆనందిస్తుంటాడు. ఎవరినైనా కొట్టాలన్నా, కొట్టించుకోవాలన్నా ఇష్టం. అతడి పోరు భరించలేక హరి తండ్రి (నరేష్) అతడ్ని తిరుప్పురం అనే ఊరు పంపించేస్తాడు. అది ఆంధ్రా, తమిళనాడు బోర్డర్‌లో ఉంటుంది. ఆ రెండు ఊళ్లకు అస్సలు పడదు. తెలుగు వాళ్లు, తమిళుల మధ్య పోరు సాగుతుంటుంది. హరి ఆ ఊరి కళాశాలలో చేరతాడు. అతను తమిళ వ్యక్తి అనుకొని తమిళ బ్యాచ్ అతన్ని వాళ్ల టీమ్‌లోకి చేర్చుకుంటుంది. అక్కడే కార్తీక(రష్మిక)ను చూసి ఇష్టపడతాడు. ఆమెలోనూ హరిలో ఉన్న లక్షణాలే ఉంటాయి. అయితే, కార్తీక ఓ తమిళ అమ్మాయి. ఆ అమ్మాయిని ప్రేమించాలంటే ఆ ఇంట్లో వాళ్లకు నచ్చాలి. అది జరిగే పనికాదని తెలిసి.. ఆ రెండు ఊళ్లను కలపాలని అనుకుంటాడు. మరి ఆ రెండు ఊళ్లు కలిశాయి? వీళ్ల పెళ్లి జరిగిందా? ఆ ఊళ్ల వెనుక ఉన్న పగ ఏంటి? అన్నదే 'ఛలో'.

కథాంశం : మొత్తంగా చూస్తే 'ఛలో' కథ చాలా చిన్న లైన్. రెండు ఊళ్లను కలపడం చాలా సినిమాల్లో చూశాం. అయితే, కథ ఎలా ఉందన్నది పక్కన పెడితే దాన్ని తీర్చిదిద్దిన విధానం బాగుంది. హీరో పాత్రను చాలా విభిన్నంగా రాసుకొన్నాడు దర్శకుడు. దాని చుట్టూనే ఫన్ జనరేట్ చేశాడు. కళాశాల సన్నివేశాలు కొత్తగా ఉన్నాయి. హాయిగా నవ్విస్తాయి. హీరో-హీరోయిన్‌ల మధ్య సాగిన లవ్ ట్రాక్ కూడా చాలా బాగా రాసుకున్నాడు. ఫస్టాఫ్‌లో పెద్దగా కథ లేకపోయినా, కామెడీ.. పాటలతో నడిపించాడు. రఘుబాబు, సత్యల కామెడీ ట్రాక్.. కళాశాలలో స్లిప్‌లు రాసే సన్నివేశాలు యూత్‌ను ముఖ్యంగా కాలేజ్ కుర్రకారును బాగా అలరిస్తాయి. ద్వితీయార్థంలోనే హీరో అసలు ట్రాక్ మొదలవుతుంది. ఒక లక్ష్యం అన్నది అప్పుడే ఏర్పడుతుంది. అది ఆ రెండు ఊళ్లను కలపడం. కథను మరీ సీరియస్‌గా నడపకుండా వెన్నెల కిషోర్ పాత్రను ప్రవేశపెట్టాడు దర్శకుడు. దీంతో కథలో వినోదం డోస్ పెరుగుతుంది. ఆ పాత్రను రాసుకున్న విధానంగా కూడా చాలా గమ్మత్తుగా ఉంటుంది. అయితే పతాక సన్నివేశాలు కాస్త బలహీనంగా అనిపిస్తాయి. ఒక చిన్న కారణానికి రెండు ఊళ్లు గొడప పడటం అతికినట్లు అనిపించదు. అయితే దానిని కామెడీగా తీసుకుంటే అది కూడా పాసైపోతుంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 8099492993**